Entered

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

జులై 9, 2006



దోమ కుట్టిందా ?!

హ్యాపీ బర్త్ డే

(9.7.2006 నుండి 15.7.2006 వరకు)



పిండి బబ్బీ
జులై-7-2005
తాడేపల్లిగూడెం-ప.గో.జిల్లా.

వెంపటి లావణ్య
జులై-17-2005
వరలక్ష్మి-బ్రహ్మయ్య
గుంటూరు-కాజ.

షణ్ముఖ సత్య బ్రహ్మరాజు
జులై-3
చూడామణి-లక్ష్మీనరసింహరాజు

ద్వారపురెడ్డి మోక్షజ్ఞ నాయుడు
జులై-11
విమల-చంద్రశేఖర్
చిలకాం-విజయగనరం జిల్లా.

శ్రీ సూర్య కౌశిక్
జులై-13-2004
విశాలాక్షి-సుబ్బారావు
చోడవరం-విశాఖజిల్లా.

తిరుమలేష్ (సన్ని)
జులై-9-2004
రేఖ-ప్రహ్లాద్
జాతర్ల-దేగామ్.

ప్రభు చరణ్
జులై-10-2003
సువర్ణ-యేసన్న
కర్నూల్ జిల్లా.

సన్నిధి వెంకట మేఘన శ్వేత ప్రియ
జులై-9
బాలమహాలక్ష్మి-వెంకటపున్నారావు
తుళ్ళూరు-గుంటూరు జిల్లా.



మానవత్వం కనుమరుగైపోతోంది...

ప్రస్తుతం సమాజం డబ్బువైపే పయనిస్తోంది. ప్రతి ఒక్కరికీ డబ్బే ప్రధానమైంది. డబ్బు సంపాదనే గొప్పనుకుంటున్నారు. చాలామంది ఇదే భావనతో బతుకుతున్నారు. ఎలాగైనా, మోసం చేసైనా డబ్బు సంపాదిస్తే చాలనుకుంటున్నారు. ఫలితంగా మానవత్వం కనుమరుగైపోతోంది. సేవాదృక్పథం అవసరమైన వైద్యరంగంలో నిజాయితీ, అంకితభావం, సేవలు తగ్గుముఖం పట్టాయి. పేదలకు వైద్యమనేది గగనమైపోయింది. ఆసుపత్రులకు వెళ్లే పేదలకు వైద్యం లభించిననాడే దేశం బాగుపడినట్లు. నేటి యువతలో కాంక్ష ఎక్కువగా ఉంది. ఏదో ఒకటి సాధించాలనే తపనతో ఉన్నారు. పోటీ ప్రపంచంలో తమదంటూ ఒక ప్రత్యేకతను చాటుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. ఉన్నత విద్యనభ్యసించడానికి విదేశాలకూ వెళ్తున్నారు.

మన అతిథి గురించి...

పేరు	:	డాక్టర్ (ఎ.ఎస్.నారాయణ) అట్లూరి శ్రీమన్నారాయణ
పుట్టింది	:	06.04.1939
స్వస్థలం	:	కుదరవల్లి, కృష్ణాజిల్లా
విద్య	:	ఎండిఎస్
వృత్తి	:	దంత శస్త్ర చికిత్స నిపుణులు, కార్యనిర్వాహక కార్యదర్శి, సాయి ఓరల్ హెల్త్ ఫౌండేషన్, హైదరాబాద్
నచ్చిన వ్యక్తులు	:	ఎన్‌టి రామారావు, అక్కినేని నాగేశ్వరరావు.
నచ్చని అంశం	:	చెడు అలవాట్లకు బానిసలైనవాళ్లు
బలం	:	ఆత్మవిశ్వాసం
బలహీనత	:	కోపం
మరచిపోలేని సంఘటనలు	:	2002లో రాష్ట్రపతి చేతులమీదుగా పద్మశ్రీ అందుకోవడం, సాధారణ విద్యార్థి అయినప్పటికీ మెడిసిన్ పూర్తిచేయడం, చిన్నప్పుడు చెరువులో కాలుజారి మృత్యు ముఖంలోకి వెళ్లినపుడు అన్నయ్య నన్ను రక్షించడం,
అలవాట్లు	:	సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం, టీవీలో టెన్నిస్, క్రికెట్ చూడడం.
ఆదర్శం	:	వేములపల్లి చినరామయ్య
ఆశయం	:	బతికున్నంతకాలం ప్రజలకు సేవచేయడం

ఈ సంచికలో...

టపా ... 2
టర్నింగ్ పాయింట్ ... 4
సలహాలు ... 5
ఇంటి సంగతులు ... 6
క్యాంపస్ ఛాట్ ... 10
సినిమా కబుర్లు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14

ఇంకా...
ఇలా వుందామా... 7
కుటుంబం

సీరియల్ 8
తెలుగుగడ్డ

కథ 18
మై నెస్ట్

ఆరోగ్యం ... 17
అవీ...ఇవీ 20
మనసా... తెలుసా ... 22
సెన్సూ కామన్ సెన్సు ... 23
కొత్త పుస్తకాలు ... 24



అమెరికా అతి...

జూన్ 25వ తేదీ సంచికలో వచ్చిన కవర్‌స్టోరీ 'గ్వాంటనామో బే' అమెరికా అతిని కళ్లకుకట్టడమే కాకుండా, మాకళ్లలోంచి నీళ్లుకూడా చెమ్మరిల్లేలా చేసింది. ఆటవికంగా అధికారాలు చెలాయిస్తూ అమాయకులపై అమెరికా చేస్తున్న కక్షసాధింపు తీరును రచయిత చక్కగా చెప్పారు. వాస్తవాలను కప్పిపుచ్చుతూ తీసిన 'రోడ్ టు గ్వాంటనామో'ను చూపించి అమెరికా తమ తప్పేమీలేదని సమర్థించుకోవడాన్ని చక్కగా వివరించినందుకు కృతజ్ఞతలు. ఇతరులకు నీతులు, హక్కుల గురించి లెక్చరులిచ్చే అమెరికా తాను అనుసరిస్తున్న ద్వంద్వవైఖరిని గురించిన కోణంపై ప్రత్యేక శ్రద్ధపెడితే ఇంకా బాగుండేది.

బాలరాజు, నరసన్నపేట, శ్రీకాకుళం.

తెలివికితెలివి...

'సెన్సూ కామన్ సెన్సు' శీర్షికలో వచ్చిన బేరసారాలు చదువుతూంటే 'నేనూ అలాగే చేసేదాన్నే' అనే స్ఫృహ కలిగింది. వీలైనంత తక్కువకు కొనాలనే నా తెలివికి విరుగుడుగా కూరగాయలమ్మ ప్రదర్శించే తెలివిని మొదట్లో నమ్మలేకపోయాను. విషయాన్ని విచారించి విచారంగా కూర్చుండిపోయాను. బేరసారాలు ఎప్పుడో వచ్చేవారి దగ్గర పనిచేస్తాయేమోగానీ రోజూవచ్చేవారివద్ద పనిచేయవని తెలిసింది.

రజనీకుమారి, వేటపాలెం, ప్రకాశంజిల్లా.

బాగుంది...

ఈ వారం క్యాంపస్‌ఛాట్ బాగుంది. క్యాంపస్‌లో విద్యార్థులంటే సరదాగా ఆడుతూ పాడుతూ ఉంటారనే అనుకుంటాం. వారిబ్బందులు, పడేకష్టాలు ఎవరికీ తెలీవు. పి.జిలు చదివినా బతుకుతెరవు దొరకని సమాజంలో ఒక ఎలుక వెంట వందలసంఖ్యలో పిల్లులు పడుతున్న తీరుగా నిరుద్యోగముందని చక్కగా చెప్పారు. హాస్టల్ నిబంధనలను అతిక్రమిస్తూ ఒకే రూంలో నలుగురేసి ఉండటం నిరుద్యోగ తీవ్రతనూ, దానిపై ప్రభుత్వ నిర్లక్ష్యాన్నీ తెలుపుతోంది. ఆర్ట్స్ అండ్ సైన్స్ చదువుల మధ్యనున్న ఉద్యోగావకాశాల వ్యత్యాసాన్నీ వివరించింది.

శ్యామలాదేవి,
ఆంధ్రాయూనివర్శిటీ, వైజాగ్.

టీ బ్రేక్ టీ బ్రేకే

కొత్తగా ప్రారంభించిన 'టీ బ్రేక్' శీర్షిక బాగుంది. రచయిత మంచి రీడబిలిటీతో కథనం నడిపించారు. చదువుతున్నామన్న అలసటే తెలీకుండా సాగింది రచన. చివరలో కడుపుబ్బనవ్వించారు. కాకపోతే దేవుడు, దెయ్యం లాంటి నమ్మకాల్ని 'ప్రజాశక్తి' పత్రికలో 'వరాలుకోరుకో...' అంటూ అద్భుతశక్తి ప్రత్యక్షం కావడం ఆశ్చర్యం కలిగించింది.

రాజా రామ్మోహన్,
కర్నూలు.

ఆసక్తి

అట్టమీది కథ 'గ్యాంటనామో బే చిత్రహింసలకు చిరునామా...' ఆసక్తిని రేకెత్తించింది. అమెరికన్‌లు ఖైదీలనెలా చిత్రహింసలకు గురిచేస్తున్నారో చక్కగా వివరించారు. బాక్స్ ఐటమ్స్ చాలా బాగున్నాయి. 'ఆరోగ్యం' శీర్షికలో 'దాతనుకున్న వ్యక్తే స్వీకర్త కావచ్చు' చాలా బాగుంది. కథ 'సామాన్యుడి స్వప్నం' మధ్యతరగతి జీవితానికి అద్దం పట్టింది.

శిరీష, ప్రకాశం

టీ బ్రేక్

'టీ బ్రేక్' శీర్షికలో 'వెర్రిచూపు' ఇంటిల్లిపాదినీ ఆకర్షించింది. కార్టూన్లు బాగున్నాయి. 'సెన్సూ కామన్ సెన్సు' బేరసారాలు నిత్యజీవితంలో మనకెదురయ్యే సంఘటనలను కళ్లకు కట్టినట్లుగా వివరించారు. చిన్నారి చిత్రకారులు శీర్షిక ద్వారా బాలల్లో చిత్రకళను ప్రోత్సహిస్తున్నందుకు కృతజ్ఞతలు. కవర్‌పేజీ బాగుంది.

నీలిమ, తిరుపతి, చిత్తూరు

జోక్సు

'అవీ ఇవీ' పేజీలో జోక్సు నవ్వించాయి. 'మనసా తెలుసా' శీర్షిక ద్వారా మానసిక సమస్యలకు సమాధానాలందించడం ఆనందకరమైన విషయం. 'అట్టచివరి కథ' బద్ధకం బాగుంది. 'హేపీబర్త్‌డే పేజీ' చాలా కలర్‌ఫుల్‌గా ఉంది. ఈ తరం చాలా తెలివైంది అంటూ అతిథి ప్రొఫెసర్ రామచంద్రంగారు అందించిన విషయాలు ఆసక్తిగా ఉన్నాయి.

హేమ, కడప.

వారం వారం

వారం వారం ప్రచురితమౌతున్న తెలుగుగడ్డ సీరియల్ ఆసక్తికరంగా ఉంది. స్నేహలో వస్తోన్న కార్టూన్లు కూడా బాగున్నాయి. శీర్షికల ఎంపిక చాలా బావుంటోంది. కథనానికి అనుగుణంగా పెట్టే శీర్షికలు చదివించేలా ఉంటున్నాయి. ప్రతి వారం ఆసక్తిదాయకంగా వస్తున్న ఆదివారం అనుబంధం కోసం మేమెంతగానో ఎదురు చూస్తుంటాం.

లక్ష్మి వనస్థలీపురం

శీర్షికలు

జూన్ 25 తేది సంచికలో ప్రచురితమైన రాళ్ళపల్లి ఇంటర్వ్యూ ఆసక్తికరంగా ఉంది. క్యాంపస్‌ఛాట్ కూడా బాగుంది. సామాన్యుడి స్వప్నం కథ మమల్ని ఎంతగానో ఆకట్టుకుంది.

కె. ఆర్, హైదరాబాద్

అవీ...ఇవీ...

వారం వారం ప్రచురితమౌతున్న అవీ...ఇవీ..., మనసా తెలుసా, కొత్త పుస్తకాలు, శీర్షికల కింద ప్రచురితమౌతున్న అంశాలు మమ్మల్ని ఆకట్టుకుంటున్నాయి. రుచి మా ఇంట్లో కొత్త వంటలకు నాంది పలికింది. మా బంధువుల పిల్లలు కూడా హ్యాపీ బర్త్‌డేలో వస్తున్న పిల్లల ఫొటోలు చూసి తాము తమ పిల్లల ఫొటోలను కూడా పంపించడానికి ఉత్సాహపడుతున్నారు. చిరునామా తెలుపగలరు.

చంద్రమౌళి, ఉప్పల్

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	
రూ.130/-	రూ.170/-	రూ.210/-	రూ.510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు తాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ.150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్క సీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్‌స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని. నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

-కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు. ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3729

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

టర్నింగ్ పాయింట్

నాలుగు గ్రంథాలు - రెండు విప్లవాలు

వకుళాభరణం రామకృష్ణ

అది 18వ శతాబ్దం... ఐరోపాఖండంలో ప్రజాస్వామ్య భావాలు మొలకెత్తుతున్నాయి. మతాధిపతుల నిరంకుశాధికారం ఆధునిక భావాల ఒరవడిలో తగ్గుముఖంపడుతోంది. శాస్త్రీయ ఆలోచనా దృక్పథానికీ, శాస్త్రీయవిజ్ఞానానికీ మూలమైన హేతువాద ప్రభావం పెరుగుతోంది. మూఢవిశ్వాసాలు, పాత సాంప్రదాయాలతోపాటు నియంతృత్వరాజ్యాల అధికారాలూ క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. సమాజంలో ప్రైవేటు ఆస్తిని మతం తాలూకు భావాలు సమర్థించాయి. ప్రజల కడగండ్లను, దారిద్ర్యాన్ని ఆస్తికతపేరుతోనూ, పాపపుణ్యాలతోనూ ముడిపెట్టి సమర్థింపపూనుకున్నారు.

వీటికి విరుగుడుగా మొదలయ్యాయి స్వేచ్ఛాస్వాతంత్ర్య భావాలు. వీటినే ప్రజాస్వామ్యంగా వర్ణించారు సామాజిక శాస్త్రవేత్తలు. కానీ, ప్రజాస్వామ్యం ప్రజలందరూ సమానులని చెప్పలేకపోయింది. ఎందుకంటే అది నిజంకాదు కాబట్టి. ఎలాంటి వివక్షా లేకుండా అందరికీ సమానావకాశాలు, సమానహక్కులు, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలివ్వాలని ఉద్ఘాటించింది ప్రజాస్వామ్యం. ఆధునికయుగంలో సమాజ అభ్యున్నతికి, మానవ హక్కులకు కొత్తవెలుగును ప్రసాదించింది. ప్రజాస్వామ్య సూత్రాల ప్రకారం, ప్రతివ్యక్తికీ మరోవ్యక్తితో మినహాయింపులుండవు. అందరికీ రాజకీయ, సామాజిక విలువ సమానంగా ఉంటుంది. అందులో ధనిక, పేద, అధికార, అనధికార, పెద్దాచిన్నా (కుల, మతరీత్యా) తేడాలుండవు. ప్రజాస్వామ్య సిద్ధాంతం సమాజజీవితాన్ని ఒక్కసారిగా విప్లవీకరించింది. అయితే, ప్రజాస్వామ్యంలో సమానహక్కులు ఓటుద్వారానే లభిస్తాయి. ఓటుహక్కు ఇచ్చినంతమాత్రాన ఒరిగేదేముంది? ధనికుడికీ, పేదవాడికీ, కడుపు నిండినవాడికీ, ఆకలితో అలమటించేవాడికీ ఆ ఓటు విలువ ఒకటేనా? ఎప్పటికీ కాదు. డబ్బూదర్పం ఉన్నవాడు, పేదవాడి ఆకలిని ఆసరాగా తీసుకుంటాడు. లబ్ధి పొందాలనుకుంటాడు. అందుకే, 'మన స్వాతంత్ర్యం మేడిపండు, దారిద్ర్యం రాచపుండు' అన్నారు. ఆర్థిక సుస్థిరత లేని సమాజంలో ప్రజాస్వామ్యం పరిహాసమవుతోంది.

మనిషి పుట్టుకతోనే స్వతంత్రుడిగా పుడతాడు. ఏ విధమైన నిర్బంధాలూ, ఆటంకాలూ ఉండవనీ, అప్పుడు నిరంకుశంగా పాలించే ప్రభుత్వాలకు మానవుల స్వేచ్ఛను అరికట్టడం సరికాదనీ చాటిచెప్పిన మహనీయుల్లో థామస్‌పెయిన్(1737-1809) ప్రముఖులు. ఇంగ్లండులో పుట్టిన థామస్‌పెయిన్ అప్పటి అమెరికాకు వలస వెళ్లాడు. అప్పుడే అమెరికన్ వలసలు తమ స్వాతంత్ర్యంకోసం, మాతృదేశమైన ఇంగ్లండుపై పోరాటం సలపడానికి సన్నద్ధమవుతున్నాయి.

థామస్‌పెయిన్ క్రమంగా గొప్ప సిద్ధాంతవేత్తగా, ప్రముఖరచయితగా పేరుగాంచాడు. 1776లో 'కామన్‌సెన్స్' అనే గ్రంథం రాశాడు. సులువైనభాషలో అందరికీ అర్థమయ్యేలా రాసిన ఈ గ్రంథం అమెరికా స్వాతంత్ర్య సంగ్రామానికి ఎంతగానో దోహదం చేసింది. వలసరాజ్యం, వలసల్లోని ప్రజలహక్కులను కాలరాసి, ఆర్థికదోపిడీకి గురిచేయడం ఏమాత్రమూ సమర్థనీయంకాదన్న సత్యాన్ని ఎంతో నేర్పుగా వివరించాడు. ఈ గ్రంథం ప్రజలను ఉత్తేజపర్చింది. ప్రజల హక్కులు అనుల్లంఘనీయాలు. వాటిని హరించే హక్కు ఎవరికీలేదని చాటిచెప్పారు. ఈ గ్రంథంతోబాటు 'ది అమెరికన్ క్రైసిస్' అనే మరో గ్రంథాన్నీ రాశారీయన. ఇవి రెండూ అమెరికా స్వాతంత్ర్యసంగ్రామం విజయవంతం కావడానికి గణనీయంగా దోహదంచేశాయి.

అమెరికన్ స్వాతంత్ర్యసంగ్రామం పరోక్షంగా ఫ్రెంచివిప్లవానికి దోహదం చేసింది.

థామస్‌పెయిన్ అమెరికా నుండి ఇంగ్లండుకు వెళ్లిపోయాడు. అప్పటికే ఐరోపాలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఫ్రెంచివిప్లవాన్ని సమర్థిస్తూ, 1791-92లలో రెండు భాగాలుగా 'ద రైట్స్ ఆఫ్ మెన్' రాశాడు. సంప్రదాయ రాజకీయ భావాల దాస్యం నుండి ఇంకా విడివడని ఇంగ్లండుకు ఇది రుచించలేదు. ఇంగ్లండ్ ప్రభుత్వం థామస్‌పెయిన్ భావాలను నిరసించింది. అతని గ్రంథాలనూ నిషేధించింది.

ఇక గత్యంతరంలేక పెయిన్ ఫ్రాన్సుకు పారిపోయాడు. అక్కడున్నప్పుడు రెండు భాగాలుగా 'ద ఏజ్ ఆఫ్ రీజన్' అనే ఉద్గ్రంథాన్ని రచించాడు. విప్లవం పేరుతో ఫ్రాన్స్‌లో జాకోబిన్ల అమానుష్యాలను నిరసించాడు. ముఖ్యంగా న్యాయాన్యాయాలను విచారించక ఫ్రెంచిరాజు లూయీ16ను ఉరితీయడాన్ని విమర్శించాడు పెయిన్. దీంతో ఫ్రాన్స్‌లోనూ నిలువనీడలేక అంతిమంగా అమెరికాకు వెళ్లిపోయాడు.

ప్రజాస్వామ్య భావాలను ప్రచారంచేసి, వాటి మనుగడకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడు థామస్‌పెయిన్.

*

ప్రమాదం - నష్టపరిహారం

మా నాన్నగారు **11-10-93** సం॥లో బస్సు యాక్సిడెంట్‌లో చనిపోయారు. మాది కరీంనగర్ జిల్లా. కేసు హైకోర్టులో ఉందంటున్నారు. ఇంతవరకూ మాకు ఎటువంటి పరిష్కారమూ కాలేదు. మాది పేద కుటుంబం. మా ఇంట్లో ఎవ్వరూ పట్టించుకోలేకపోతున్నారు. లాయర్ **10**వేల రూపాయలు ఖర్చుపెట్టుకోవాలి అంటున్నారు. న్యాయం జరుగుతుందని హామీ ఇవ్వలేకపోతున్నారు. న్యాయం కావచ్చు, కాకపోవచ్చు అన్నారు. అసలు మేం ఎవరిని సంప్రదించాలో, ఏం చేయాలో సలహా ఇవ్వండి. మాకొక పరిష్కారాన్ని చూపండి. మాకింతవరకు ఒక్క రూపాయి కూడా రాలేదు. అసలు మా కేసు నడుస్తోందో, కొట్టివేశారో తెలీదు. మీ పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటాను.

వలిపిరెడ్డి వేణు, హుజురాబాద్



జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది

1993లో యాక్సిడెంటయిందటే మీరు కేసు దాఖలు పరిచిన నాటి నుండి రెండు లేదా మూడు సంవత్సరాలలోపు కేసు పూర్తి అవుతుంది. కరీంనగర్‌లో కేసు పూర్వాపరాలేమిటో మీ లాయరుగారిని అడగండి. తెలుస్తుంది. కరీంనగర్ కోర్టులో కేసు గెలిచిందా లేదా కొట్టివేశారా అనేది వారినడగండి. కరీంనగర్ కోర్టులో కేసు నంబరు ఏమిటో తెలుసుకోండి. కేసు నంబర్ లేకుండా ఏమీ చెప్పలేం కదా. ఏ కోర్టులోనూ కేసు పరిష్కారం కావడానికి 13 సంవత్సరాల సమయం పట్టదు. కావున కేసు నంబర్లు తెలుసుకుని ప్రయత్నిస్తేనే విషయం తెలుస్తుంది. యాక్సిడెంట్ కేసుల్లో సాధారణంగా ఏ లాయరూ ఫీజు ముందుగా అడగరు. కేసు పరిష్కారమయిన తర్వాతనే డబ్బులొచ్చినప్పుడు తీసుకుంటారు. మీ లాయరు సరిగా స్పందించకుంటే జిల్లా న్యాయమూర్తికి వివరాలు తెలుపుతూ ఫిర్యాదు చేయండి.





ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

పెళ్లి సందడి

తమ్ముడి కొడుక్కి పెళ్లి కుదిరిందని కబురు చేస్తే ఆరోజు నేను బయలుదేరి వెళ్లాను. మా సంబరాల మరదలు ఉండాల్సినంత ఉత్సాహంగా లేదనిపించింది. పిల్ల బాగుంది. చామనఛాయగా ఉన్నా ముఖం కళగా ఉంది. ఎమ్మే చదువుకుంది. పిల్లకి పిల్లాడు, పిల్లాడికి పిల్లా నచ్చారు. అన్నీ బాగానే ఉన్నాయి. కట్నం అనేదేం లేదు. వాళ్లు ముందునుంచీ అనుకుంటున్నదే. అయితే పిల్ల తరపువాళ్లు చాలా పేదవాళ్లట. తండ్రి చిన్నప్పుడే చనిపోతే తాతగారింట్లో పెరిగిందట. ఏదో చదువు, సంగీతం క్రమశిక్షణా నేర్పారు. అణకువగల పిల్లట. అత్తగారిమాట తీసిపారేయదని మరదలు మురిసిపోతోంది. అయితే పెద్దోడి, రెండోవాడి పెళ్లిళ్లలో తీరని ముచ్చట్లను ఇప్పుడు తీర్చుకోవాలనుకుంటోంది. వీళ్లు చూస్తే పెళ్లే ఎలా చేయగలమా అని ఆలోచిస్తున్నారు. తమ్ముడి ముగ్గురు కొడుకుల్లో ఇద్దరు విదేశాల్లో ఉంటున్నారు. బాగా ఖర్చుపెట్టి దర్జాగా చేద్దాం, మేమున్నాం కదా అంటూ వాళ్లిద్దరూ హామీ ఇవ్వడంతో వీళ్లకు ధీమా కలిగింది. "నీకేం కావాల్సినా మేమిస్తాం" అని మా మరదలికి కూడా భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంలో మా మరదలి వదినగారొచ్చి 'ముగ్గురు కొడుకులున్నా నీకు అత్తగారి లాంఛనాలు దర్జాగా జరిగేట్టులేవు' అని వ్యంగ్యంగా దెప్పి వెళ్లిందట. దాంతో మా మరదలు మనసు కష్టపెట్టుకుని నాతో చెబుతూ బాధపడింది. అసలు అత్తగారి లాంఛనాలన్నా, ఆడపడుచు అలకలన్నా చిరాకుపడే నాకు ఇదంతా ఫార్సులా అనిపిస్తుంది.

మా మరదలు కొన్న చీరలు, నగలూ అన్నీ ఒక్కొక్కటీ బీరువాలోంచి తీసి చూపిస్తోంది.

"ఎవరెవరు వెళ్లారు బజారుకి?" అన్నాను.

"కాత్యాయినీ, నేనూ" అంది. కాత్యాయిని అంటే మా ఇంకో తమ్ముడి భార్య. ఆ తోడికోడళ్లకి వెనకాల ఒకరంటే ఒకరికి పడకపోయినా, ఇలాంటి సందర్భాల్లో చాలా కలసికట్టుగా ఉంటారు. ముఖ్యంగా ఆడపడచుల్ని దూరంగా పెట్టాలనే బోధ బాగా నూరిపోసింది కాత్యాయినే. అదే ఇప్పుడు అమల్లో ఉంది. అయినా ఈమె అప్పుడప్పుడు పిలుస్తుంటుంది నలహాలకోనం. వాటిని పాటించడం, పాటించకపోవడం తర్వాతి విషయమనుకోండి.

మొత్తంగా పదిహేను పట్టుచీరలు తీసి చూపించి "అవి పెట్టుబడులకు, పెళ్లికూతురికీ... ఇంకా... నాకూ, మీకూ కొనాలి" అంది.

"ఇన్ని పట్టుచీరలా?" అని నోరెళ్లబెట్టాను.

"ఒకటి పిల్లతల్లికి. విధవరాలైనా, నలుగురిలో బాగా మసలుతారని ఇది తీశాను. ఇంకోటి కన్యాదానం చేసే వాళ్ల పెద్దమ్మకి, ఒకటి చెల్లెలికీ, ఒకటి వాళ్ల మామ్మకీ, ఒకటి మేనత్తకి" అంటూ పెళ్లికూతురి చుట్టూ వున్నవాళ్ల లెక్కలు చెప్పింది.

"ఇన్ని పట్టుచీరలు కొనాలని ఎవరన్నారు?" అన్నాను.

కాసేపు నిశ్శబ్దంగా ఉండి "కాత్యాయినే అంది. వాళ్లెలా చూస్తే మనకెందుకు మనం దర్జాగా చేద్దాం. పెళ్లంటే ఒకసారి మాత్రమే చేసే శుభకార్యం" అంటూ ముగించింది.

"కట్నకానుకల విషయంలో వ్యతిరేకించి ప్రయోజనమేమిటి? ఇలా పెట్టిపోతలుంటే ఇక చేసేదేముంటుంది?" అన్నాను.

మరదలు అటూఇటూ చూసి "మీతో చెప్పకూడదుగానీ, మిమ్మల్నడిగితే పొదుపు సుత్తికొడతారనీ, అడగొద్దనీ చెప్పింది" అనేసరికి నాకు మా కుటుంబంలో ఉన్న అద్భుతమైన పేరుకు అవాక్కయిపోయాను.

"మీరేం బాధపడకండి. మరీ ఖర్చు పెరిగిపోతోందని మీ తమ్ముడు కేకలేస్తున్నారు" అంది నన్ను ఊరడించడానికి.

"ఏం లాభం? ఖర్చుచేసేది వాడే అయినా మళ్లీ పీనాసి అని బిరుదు" అన్నాను. ఆమేం మాట్లాడలేదు. ఇంతకీ ఈ కాలంలో ఎంత ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టి, ఎంత ఆర్బాటంగా పెళ్లిచేస్తే అంత గొప్ప. డబ్బున్నా, లేకపోయినా.. అప్పు చేసైనా పెద్దపెద్ద కళ్యాణమండపాలు బుక్‌చెయ్యాలి. వీడియోతీసే ఏర్పాటు సరిపోదు. మండపంలో అన్ని స్తంభాలకీ టీవీసెట్లు ఏర్పాటుచేసి ఒక సినిమాలా పెళ్లిని ప్రదర్శించాలి.

ముప్పైఆరు వంటకాలు... పదహారు స్వీట్లు... ఐస్‌క్రీమ్‌లూ... వివిధ రాష్ట్రాలవారూ తినే రకరకాల వంటలూ అన్నీ చెయ్యాలి.

'ఇవన్నీ ఏమిటీ? ఎందుకు? అనెవరైనా అడిగితే' "ఏదెలా ఉన్నా పెళ్లిబాగా చెయ్యాలి కదండీ" అంటారు.

"బాగా చెయ్యాలి" అనేదానికి అర్థాలెన్నో... వాటిని తెల్సుకోవడమే కష్టంగా ఉంది. పెళ్లి చక్కగా, సంతోషంగా చెయ్యాలంటే ఆర్బాటంగానే చెయ్యనవసరం లేదు. ప్రతి మానవసంబంధాన్నీ డబ్బుతోనే ముడిపెట్టేవిధంగా పెళ్లి ఏర్పాట్లు ఉండకూడదు. ఇంగ్లీషులో ఓ సామెతుంది. పేదపెళ్లి-గొప్ప ఫ్యూనరల్(కర్మకాండ) అనేవి ఉండవని. అంటే పెళ్లి పేదగా చేసినా, ఫ్యూనరల్ ఎంతో ఆర్బాటంగా, గొప్పగా చేసినా పెళ్లి పెళ్లే, ఫ్యూనరల్ ఫ్యూనరల్లే... అని.

డబ్బునీ, ఆర్బాటాన్నీ పక్కకు పెట్టినప్పుడు కదా, బాంధవ్యాలు నిలబడేది?!

మరి, డబ్బుతోనే సరదానీ, ఆత్మీయతల్నీ, గౌరవాల్నీ, సంతోషాన్నీ కొనుక్కునే రోజులు పోయి సంతోషంగా, సరదాగా, సింపుల్‌గా పెళ్లిచేసి బాగా జరిగిందని ఆనందించే రోజులు ఎప్పుడొస్తాయో?!

✻

ఇలా వుందాం...

వి. నాగరత్న

కుటుంబం



సావిత్రి సూర్యుడు తొంగి చూడకముందే లేచినా పనులు తెమలవు. ఇద్దరు పిల్లల్ని సర్ది స్కూలుకు పంపేసరికి తాతలు దిగొస్తారు. ఆ తర్వాత తక్కిన పనులు కూడా ముగించుకుని భర్తకు వడ్డించి, తాను తిని, కాసింత టిఫిన్‌బాక్సులో పడేసుకుని ఉరుకులు, పరుగులు పెడ్తూ ఆఫీసు చేరుకుంటుంది. ఆమె ఒక ప్రైవేట్ ఆఫీసులో అకౌంటెంటుగా పనిచేస్తోంది. ఇక అదో అగాథం. బిల్లులు, ఓచర్లు, పేమెంట్లు అంటూ ఊపిరాడని పని. సాయంత్రం ఆరింటికి ఆఫీసు ముగిసి, ఇంటికి తిరిగొచ్చేసరికి ఏడు దాటుతుంది.

అప్పుడొచ్చి 'పొద్దుట్నించీ అలిసిపోయానోచ్' అని కాళ్ళు బారచాపుకుని కూర్చోడానికి క్కుదరదు. 'వామ్మో నీరసం ముంచుకొస్తోంది, ఎవరైనా దయతలచి కాస్త కూడు పడేయండి' అని దేబిరించీ ఫలితం వుండదు. మరి భర్త మగమహారాజు. ఇంటిపనులు చేసేందుకు ఆయనెలా దిగజారగలడు?! ఆఖరికి అరకప్పు టీ ఇచ్చే దిక్కు కూడా లేకుండా అల్లాడాల్సిందే. కాసిని చల్లటి మంచినీళ్ళతో సరిపెట్టేసుకుని, ఓపికను అరువు తెచ్చుకుని పిల్లల్తో హోంవర్కు చేయిస్తూ తిరిగి రాత్రి వంటకు సిద్ధం కావాల్సిందే.

****

వీరమ్మగారికిప్పుడు డెబ్బయ్యేళ్ళు దాటాయి. అయినా జీవితంలో విశ్రాంతిలేదు. ఉద్యోగులకుమల్లే రిటైర్‌మెంట్ లాంటిదేం ఆవిణ్ణి వరించేట్టులేదు. కొడుకు, కోడలు ఉద్యోగాలు చేస్తున్నామనే నెపంతో వాళ్ళిక ఇంటిపనుల్లో జోక్యంచేసుకోరు. మగవాడు గనుక కొడుకెటూ ఇంటిపనుల జోలికి రాడు. పోనీ కరెంటుబిల్లు కట్టడం, కూరగాయలు తేవడం లాంటి బయటిపనులైనా చేస్తాడా అంటే 'అబ్బే, నాకెక్కడ కుదుర్తుంది? ఎటూ ఇంట్లోనే వుంటావుగా.. నువ్వు కట్టేసేయమ్మా' అని పురమాయించేసి ఎంచక్కా పోతాడు.

ఇక కోడలిగారి తీరు మరోలా వుంటుంది. 'అత్తయ్యా, టిఫిన్‌కి పప్పు నానబోశాను, గ్రైండ్ చేసేయండి. అలాగే ప్రతిసారీ పల్లీ పచ్చడి చేసేస్తున్నారు, బోర్ కొడుతోంది.. ఈ పూట కొబ్బరి చెట్నీ చేయండి.. ఇంకా కూరవలేదా? అలా సిమ్‌లో పెడితే ఐనట్లే, హైలో పెట్టండి... ఇవాళ బాగా ఎండొచ్చేలా వుంది, బియ్యప్పిండి వడియాలు పట్టండత్తయ్యా.. అయ్యో, అవేం ఎక్కిళ్ళే తల్లీ, నాన్నమ్మనడిగి నీళ్ళు తీసుకుని తాగు.. అత్తయ్యా, పిల్లలు స్కూల్నుండి వచ్చాక తింటానికేమీ లేవు, కాస్త కారప్పూస చేయకూడదూ?!' ఈ వరసనుంటాయి ఆవిడ పురమాయింపులు. అవి దాదాపు ఆజ్ఞలే. 'పెద్ద వయసుకదా, చేయగలదా? ఒంట్లో బాగాలేదేమో' లాంటి ఆలోచన్లు పొరపాటున కూడా రావు. అరుదుగా ఆవిడ మూలపడిందో ఇక ఇంట్లో గిన్నెలూ గట్రా డ్రమ్స్ వాయించినట్లే. 'బయట ఊడిగం చేసొచ్చి మళ్ళీ ఇంట్లో చేయాలంటే నాకెక్కడ కుదుర్తుంది?' అని గొణుగుళ్ళు, సణుగుళ్ళు.. మధ్యలో ఎవరైనా పలకరించారో ఇకవి అరువులుగా రూపాంతరం చెందుతాయి.

వీరమ్మగారికి మామూలుగానే చాకిరీకి ఒళ్ళు సహకరించడంలేదు. ఎవరైనా నాలుగు మెతుకులు పెడితే 'కృష్ణా, రామా' అంటూ సేదతీరాలని ఆశపడుతుంది. ఇక సుస్తీ చేసినప్పుడైతే తిండి కూడా లేకపోయినా పర్లేదు, ఆదమరచి పడుకుంటే బాగుణ్ణు అని రాత్రింబవళ్ళు నామస్మరణ చేసినా కనిపించని దేవుణ్ణి తల్చుకుంటుంది. కానీ పాపం ఆవిణ్ణి ఏ దేవుడూ కరుణించడంలేదు, కటాక్షించడం లేదు. ఒంట్లో ఊపిరి లేకపోయినా భీమసేనుడి బలాన్ని ప్రదర్శించాలి. పెత్తనాన్ని, పురమాయింపుల్నీ భూదేవిలా సహనంగా భరించాలి.

****

ఎందరో ఇల్లాళ్ళకు ప్రతినిధి సావిత్రి. కొందరు పెద్దవాళ్ళకు ప్రతిరూపం వీరమ్మగారు. కాస్తోకూస్తో తేడాలున్నా చాలామట్టుకు కుటుంబాలిలాగే వున్నాయి.

భార్య, భర్త, అత్తామామా, పిల్లలు – ఇలా కుటుంబం ఒక సంపూర్ణత్వంతో అలరారుతుంది. దాని గురించి ఎన్ని కబుర్లయినా చెప్పుకోవచ్చు. ఎంత బిల్డప్పయినా ఇవ్వచ్చు. కానీ కుటుంబంలో వుండే దుర్మార్గం, దౌర్జన్యం, దోపిడీలకు అంతూదరీ వుండదు. అందరికీ అన్నీ కావాలి. కానీ చాకిరీ మాత్రం ఒకరిదే. ఒకరు ఒళ్ళు హూనమయ్యేలా పాటుపడ్తోంటే తక్కినవాళ్ళంతా తీరి కూర్చుని కబుర్లు చెప్పుకుంటారు. ఈ అరాచకాన్నంతా నోరు మెదపకుండా భరిస్తే కుటుంబం చూసేవాళ్ళకి సొంపుగానే వుంటుంది. కాదూకూడదని వాదిస్తే విభేదాలు తలెత్తుతాయి. సహించలేక ఎదురుతిరిగితే అంతర్యుద్ధాలు లేదా బాహాట ఫైటింగులు.. ఇంకా ముదిరితే విచ్ఛిన్నాలు. అదీ పరిస్థితి. కుటుంబంలో అంత డొల్లతనం వుంది.

ఈ పరిస్థితిని మార్చలేమా?! ఎవరి కుటుంబం గురించి వాళ్ళు ఆలోచించుకుని తాము మారాలా, తమవారిని మార్చుకోవాలా ఒక్కసారి చెక్‌చేసుకోవాల్సివుంది.

*



సీరియల్

గొల్లపూడి నారాయణరావు

తెలుగుగడ్డ

(కొడుకును నిద్రలేపి "ఈ ఊళ్లో మనల్ని బతకనివ్వరు. వెళ్ళిపోదాం" అని తల్లి బాధపడగా గజ్జెలరెడ్డి నిద్రమత్తంతా ఎగిరిపోయింది. తండ్రిని ఆడవేషంలో చూసి భరించలేకపోయాడు)

(25 వ భాగం)

గజ్జెలరెడ్డి మారుమాట లేకుండా అక్కడినుండి కదిలాడు. "గజ్జెలూ, బండికి మన పెద్దఎడ్లను కట్టు. తెల్లారేపాటికల్లా మావయ్యగారి ఊరు చేరుకోవాలి" అన్నాడు తండ్రి.

గజ్జెలరెడ్డి తలూపుతూ బయటికెళ్లిపోయాడు. తర్వాత పటేలు భార్యవైపు చూస్తూ "ఏమే నీకు జ్వరం వచ్చింది గదా, బండిలో కూర్చోగలవా?" అనడిగాడు.

శాంతమ్మ ఒళ్లు పట్టుకుని చూసుకుంది.

"అయ్యో ఆ సంగతసలు మతేలేదయ్యా. ఎప్పుడు జారిపోయిందో మరి నాకు తెలీనే తెలీదు. ఒళ్లంతా చల్లబడిపోయింది" అందామె.

పటేలు ఆమె చేయి పట్టుకుని చూశాడు. "అరె పూర్తిగా జారిపోయింది" అన్నాడతడు ఆశ్చర్యంతో.

"ఇలాంటి సమయాల్లో పాతరోగాలే పారిపోతాయంటారు. ఇక దగ్గుపడిశెపు జ్వరం ఆగుద్దటే" అన్నాడు తిరిగి.

"నిజమేనయ్యా, ఇందాక ఎంత భయం పుట్టిందనీ, ఆ భయం నాలో ప్రవేశించేసరికి చలిజ్వరం చల్లగా జారుకుంది కామాలు" అందామె నవ్వుతూ.

ఆమెతోపాటు అతడు ముసిముసిగా నవ్వాడు. ఆ నవ్వు అతడి ముసుగులోనే అణిగిపోయింది.

❊ ❊ ❊

మరునాడు ఉదయం బారెడు పొద్దెక్కింది. సంగంవాళ్లంతా అప్పుడే నిద్రలేచి కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. రాజారెడ్డి, సహదేవరెడ్డి, ఇద్దరూ కుర్చీల్లో కూర్చున్నారు. వారికి ఎదురుగానే చిన్న నవ్వాలు వేసుకుని పట్వారీ కూర్చు న్నాడు. తుండుతో ముఖం తుడుచుకుంటూ లోపలినుండి వచ్చి ప్రమీలాదేవి సమీపంలో ఉన్న బల్లపై కూర్చుంది. ఆమె పట్వారీ నుద్దేశిస్తూ సంభాషణ ప్రారంభించింది.

"మీ ఆవిడ చాలా మంచివారండీ, మంచి మర్యాదస్తురాలు గూడాను" అందామె.

పట్వారి పెదవులపైకి చిరునవ్వు వచ్చింది. "ఆ దాని మొగంలెండి, మీతో ఎలా ప్రవర్తించిందోనని నాకు భయమవుతోంది" అన్నాడతను.

"అబ్బే అదేం లేదులెండి కాని మిమ్మల్ని ఒకమాట అడగాలనుంది" అందామె.

"ఏమిటి అడగండి?" అన్నాడు పట్వారి.

"మీ ఆవిడను మహిళా సంఘంలో చేర్పిస్తారా?"

పట్వారీ గుడ్లు పెద్దవి చేసి "ఆడవాళ్లకు కూడా సంగం ఉందా?" అనడిగాడు.

"ఎందుకులేదు? ఆ సంగంలో సభ్యురాలినేగదా నేనూ" అందామె.

తలూపాడు పట్వారి. రాజారెడ్డి కలిగించుకుని "సందేహిస్తున్నారెందుకు? మీ ఆవిడను చేర్పించండి" అన్నాడు.

"చేరడానికి ముందు దాని ఇష్టం కావాలి గదా?" అన్నాడు పట్వారి.

"ఆమెదేమీ లేదు. మీ ఇష్టం అయితే చేరుతానంటోంది. అవన్నీ నేనడిగితే వచ్చాను" అంది ప్రమీలాదేవి.

పట్వారీ ఆశ్చర్యపోయాడు. తన భార్య భవాని సంగంలో చేరతానని చెప్పడం మహా విచిత్రంగా కనిపిస్తోంది. పైకిమాత్రం "దానికిష్టం అయితే చేర్పించు కోండి. నేను కాదన్నానా?" అన్నాడు.

ఆమె సంచిలోనుంచి సభ్యత్వఫారం తీసింది. కలం చేతిలో పట్టుకుని లోపలికెళ్లింది. రెండు నిమిషాల్లోనే తిరిగొచ్చి "చూడండి పట్వారీగారూ, మీ ఆవిడ ఇప్పుడు మా సంగసభ్యురాలు. సభ్యత్వఫారంపై సంతకం చేసింది" అంది. ఆమె తన చేతిలోని ఫారం పట్వారీకి చూపించింది. అతడు మరింతగా ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

"మీరు చాలా పట్టుదల కలవారండీ, అనుకున్న పని క్షణంలోనే పూర్తిచేశారు. మా ఆవిడ చాలా అసాధ్యురాలు ఎట్లా వశపర్చుకున్నారో, ఏమిటో తెలియడం లేదు" అన్నాడు పట్వారి.

ఆమె నవ్వి బల్లపై కూర్చుంది. అంతలోనే ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి ఇద్దరూ కలిసి అక్కడికొచ్చారు.

"పటేలు ఇల్లు ఖాళీచేసి తెల్లవారకుండానే వెళ్లి పోయాడు" అన్నాడు యాదవరెడ్డి నవ్వుతూ.

"అరె వెళ్లిపోయాడా పిలిపించి మాట్లాడుదామని అనుకుంటు న్నాను" అన్నాడు రాజారెడ్డి.

"మాట్లాడినా లాభంలేదు. అతడు అందరితోనూ కలిసిపోయేరకంగాదు. ఒట్టిమొండిపట్టుదల మనిషి" అన్నాడు పట్వారి.

"పట్టుదల గలవాడెవడైనా ఆడవేషాలు వేస్తాడా? ఇలా కంటికి కనిపించకుండా పారిపోతాడా? ఒట్టి పిరికిపంద" అన్నాడు సహదేవరెడ్డి.

పట్వారి నవ్వి "మీరంటున్నారుకాని అతడు ఆడవేషం వేసుకున్నాడనడం నమ్మదగినట్లుగా లేదు" అన్నాడు.

సహదేవరెడ్డి కూడా నవ్వి "నేను స్వయంగా చూశాను. బట్టనెత్తిమీద కనిపించింది. ఇంతలో ముసుగు ముందుకు లాక్కున్నాడు" అన్నాడు.

"మీకా అనుమానం తగులగానే ముసుగును తీసివేయమనకపోయారా?" అన్నాడు యాదవరెడ్డి.

"ముసుగు తీయమనడం తప్పుకాదూ?

వేషం వేసుకున్నప్పటికీ మనం అతణ్ణి స్త్రీగానే పరిగణించాలి" అన్నాడు సహదేవరెడ్డి.

తర్వాత అక్కడివారంతా పటేలును గురించి రకరకాలుగా ఊహలు చేశారు. పట్వారి లేచి ఇంట్లోకి వెళ్లి వెలుపలికి తిరిగొచ్చాడు. ప్రతాప్‌రెడ్డిని, యాదవరెడ్డిని పిలిచి వారికేదో చెప్పాడు.

తర్వాత ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి ఇద్దరూ పక్కవరండా కంతటికీ చుట్టూరా దుప్పట్లు కట్టారు. పట్వారి భార్య భవాని వచ్చి ఆ ప్రదేశమంతా శుభ్రంగా ఊడ్చి వెళ్లిపోయింది. పట్వారి విస్తరాకులు తీసుకుని నిలబడ్డాడు.

దుప్పట్ల లోపల సంగంవారంతా బారులుతీరి కూర్చున్నారు. అందరికీ విస్తళ్లు పరిచారు. లోపలినుండి పట్వారి అందిస్తూంటే ప్రతాప్‌రెడ్డి, యాదవరెడ్డి ఇద్దరూ చెరొకవైపునుండి ఫలహారాలు చకచకా వడ్డనచేస్తున్నారు.

పావుగంట గడిచిపోయింది. కాఫీ, ఫలహారాలు పూర్తయ్యాయి. అందరూ బయటికొచ్చి కూర్చున్నారు. పట్వారి వక్కపొడి డబ్బా తెచ్చి అందరికీ పంచాడు.

ప్రమీలాదేవి ప్రతాప్‌నుద్దేశించి "ప్రతాప్ నువ్వు నాతోపాటు రావాలి. ఈ గ్రామంలో కొందరినైనా మహిళా సంఘంలో చేర్పించాలని అనుకున్నాను" అంది.

ప్రతాప్ నవ్వి "ఈ గ్రామానికి మీరెంత పరిచయస్తులో నేనూ అంతే. మీకు తోడు కావాలనుకుంటే యాదవరెడ్డినీ తీసుకెళ్లండి" అన్నాడు.

"మీరిద్దరూ రండి. ముందుగా మీ భార్యను సభ్యురాలిగా చేర్చుకోవాలి" అందామె.

"సరే పదండి" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

తర్వాత యాదవరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రమీలాదేవి ముగ్గురూ కలిసి బయలుదేరారు.

❋ ❋ ❋

సంఘం వాళ్లందరికీ ఆ పూట భోజనాలు పట్వారి ఇంట్లోనే జరిగిపోయాయి. మధ్యాహ్నం కాఫీ ఫలహారాలు గూడా అక్కడే తీసుకున్నారు. సాయంత్రం బారెడు పొద్దువేళ ప్రయాణ సన్నాహంలో ఉన్నారు. గ్రామంలో చిన్నాపెద్దా అంతా పట్వారి ఇంటిముందు గుమిగూడి ఉన్నారు. రాజారెడ్డి గ్రామం వారందరితోనూ మాట్లాడాడు. ప్రస్తుత పరిస్థితుల గురించి ఎక్కువగా మాట్లాడాడు. చివరికి ప్రతాప్‌రెడ్డిని పిలిచి...

"ప్రతాప్, గ్రామానికి ఒక్కరిచొప్పున మావెంట తీసుకెళ్లి శిక్షణిచ్చి పంపాలని నిర్ణయించుకున్నాం. మరి మీ గ్రామంనుండి శిక్షణ పొందాలనుకున్న సభ్యుడు ఇప్పుడే మావెంట రావాలి" అన్నాడు.

"రాత్రికి అందరం కూర్చుని ఎవరిని పంపాలో ఆలోచించి, నిర్ణయించుకుంటాం'' అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

"సరే, రేపు సాయంత్రంవరకు పక్కగూడెంలో ఉంటాం. మీరు త్వరలో తేల్చుకుని ఎవరైనా అక్కడికి రండి" అన్నాడు రాజారెడ్డి.

తర్వాత గ్రామం వారంతా సంగం వారిని ఊరి వెలుపలిదాకా సాగనంపడానికొచ్చారు.

రాజారెడ్డి వెనక్కు తిరిగి అందరికీ నమస్కరిస్తూ "ఇక మీరుండండి" అన్నాడు.

సాగనంప వెళ్లినవారంతా వెనక్కుతిరిగారు. ఆ సాయంత్రమే సవారి బండి కట్టించుకుని పట్వారి ఆ గ్రామంనుండి వెళ్లిపోయాడు.

❋ ❋ ❋

పదిరోజులు గడిచిపోయాయ్. గ్రామంలో చెప్పదగినంతటి విశేషాలేమీ జరగలేదు. కానీ కోదండరాంరెడ్డి ఇంట్లో మాత్రం చిన్న తుపాను చెలరేగింది.

"పదిరోజులవుతోంది గదా. అతీగతీ ఏమైనా ఉందీ? చెప్పకుండా, చేయకుండా వెళ్లిపోయాడు. మనలో అతుక్కుపోతాడు గదా అనుకుని కోరి తెచ్చుకున్నందుకు ఇట్లా చేసి పోతాడా? చూస్తూచూస్తూ అమ్మాయి గొంతు కోశాం" అంటోంది రంగనాయకమ్మ.

సమీపంలో కూర్చున్న కోదండరాంరెడ్డి మధ్యలోనే కలిగించుకున్నాడు. "ఇదిగో నీ నోరు కాస్త కట్టిపెట్టు" అన్నాడు.

రంగనాయకమ్మ పెదవి విరిచి "ఇప్పుడు నోరు కట్టేసుకున్నందువల్ల ఒరిగిందేమిటి? అంతామించిపోయింది" అందామె.

"చూడూ, నీ మాటలు అమ్మాయి వింటే ఏమనుకుంటుందో తెలుసా?"

"ఏమనుకుంటుంది? దాని బాగుకోసమే కదా నేనేడ్చేది?"

"ఇప్పుడు దాని బాగోగులకు ఏమైందంటావు. ఏదో కుర్రకారువాడు, అందులో చదువుకున్నవాడు కాబట్టి వెళ్లాడు. వెళ్లినవాడు తిరిగిరాకుండా ఉంటాడా ఏమిటి?"

''మాటమాటకూ నువ్వు అల్లుడుగారిని వెనకేసుకురాబట్టే ఇట్లా జరుగుతోంది. నీ అలుసు కనిపెట్టి సంగాలనీ, చట్టుబండలనీ ఊళ్లు పట్టుకుని తిరగడం మొదలెట్టాడు"

"నోర్ముయ్, చెప్తూంటే ఒకటేరొద" ఆయన కోపంతో చీదరించుకుని మాట్లాడాడు.

''ఏమిటి బావయ్యా చెల్లెమ్మను కోపగించుకుంటున్నావు?'' అంటూ పెద్దిరెడ్డి బజారునుండి లోపలికొచ్చాడు.

"ఏం చెప్పమంటావు పెద్దయ్యా? అంతా ఆడగోల- అడవిగోల. రా, ఇటొచ్చి కూర్చో" అన్నాడు కోదడరాంరెడ్డి.

పెద్దిరెడ్డి కూర్చున్నాడు. రంగనాయకమ్మ కంటనీరు పెట్టడం చూసి మందలించాడు. "అదేమిటి చెల్లెమా? ఇప్పుడేమయిందని నిండు ఇంట్లో కంటతడి పెట్టడం?" అన్నాడు.

"నోరు తెరవనీయడన్నయ్యా. ప్రతి మాటకూ పూసేసుకుని వస్తున్నాడు" అంది. ఆమె కంఠం రుద్ధమైంది.

"అసలు సంగతేంటి చెల్లెమ్మా"

''అల్లుడు సంగంవాళ్ల వెంట వెళ్లి పదిరోజులవుతోంది. ఇంతవరకూ ఆయననుండి తిరుగువార్తలేదు. అదే మాట అనుకుంటున్నాం. ఆయన అల్లుణ్ణి పూసేసుకుని రోషానికి వస్తున్నాడు" అందామె. తిరిగి కళ్ళనిండా నీరు పెట్టింది.

"ఇంతే గదా, నేనింకేమిటో అనుకున్నాను" అన్నాడు పెద్దిరెడ్డి.

"ఇంకా ఏం కావాలన్నయ్యా? పెళ్ళయి సంవత్సరమన్నా తిరగలేదు. అచ్చటాముచ్చటా ఏదీలేకుండా దేశాలు పట్టుకుని తిరుగుతున్నాడు?" అందామె.

పెద్దిరెడ్డి తలూపి "ఏం చేస్తాం చెల్లెమ్మా? మనం చెప్పినా వాళ్లు వినిపించుకునేట్లుగాలేరు. మా యాదవ



మరీ బరితెగించిపోయాడు. కని పెంచిన తల్లిదండ్రులమున్నాం కదా? పోయేప్పుడు కనీసం మాతో చెప్పయినా పోయాడా? మళ్లీ నా కళ్లకు వాడు కనిపించనేలేదు. ఇదమ్మా మా కథ. ఎవరికెవరు చెప్పుకునేట్లుంది? యాభై సంవత్సరాలు మీదపడ్డ తర్వాత ఇంటిపనంతా చూసుకోవాలంటే నా తాడు తెగుతోంది" అన్నాడు.

"అదే అన్నయ్యా నా ఏడుపు కూడానూ. ఈ ఇల్లూ సంసారం అంతా వాళ్లదేగదా? ఇంటిపట్టున ఉండి గొడ్డూగోదను చూసుకోకూడదూ?" అందామె.

''బరువు, భారమంతా నెత్తినబడితేగానీ తెలియదమ్మా వీళ్లకూ.. అప్పటిదాకా మనం ఇట్లా గుంజుకపోవాల్సిందే" అన్నాడు పెద్దిరెడ్డి.

"భారమంతా నెత్తినపడకపోవడానికి ఆయన చిన్నవాడా, చితకవాడా అన్నయ్యా, ఇరవై ఏళ్లకు పైన పడ్డవాడాయె. ఆ మాత్రం తెలియదూ? అందులోనూ ఒకరింటికి వచ్చినవాడు గదా, ఇట్లాంటి తిరుగుళ్లు తిరగొచ్చు?" అందామె.

అంతలోనే తలుపుచాటు నుండి వెక్కిళ్లు వినిపించాయి. ఒకరినొకరు చూసుకున్నారు.

''చెల్లెమ్మా తలుపుచాటు నుండి ఏడుస్తున్నారెవరూ?" అన్నాడు పెద్దిరెడ్డి.

"చూశావా?! అమ్మాయి నీ మాటలు విన్నది కాబోలు, ఏడుస్తోంది" అన్నాడు కోదండరాంరెడ్డి.

రంగనాయకమ్మ తెల్లమొగం పెట్టింది. నెమ్మదిగా లేచి లోపలికెళ్లింది. నిజంగానే అఖిలాండం వెక్కిళ్లుపట్టి, కుళ్లి ఏడుస్తుండడం కనిపించింది. తలపై చేయివేసి నిమురుతూ "ఎందుకే ఏడుస్తావు?" అంది.

అఖిలాండం మాట్లాడలేదు. వంచిన తలెత్తకుండానే వెక్కివెక్కి పడుతోంది.

"అబ్బబ్బా. ఎందుకేడుస్తావే? ఇంతలోనే మీ ఆయన్ను ఏమన్నాననీ?" అంది రంగనాయకమ్మ తిరిగి.

ఆ మాటలతో అఖిలాండంలోని దు:ఖం ఉప్పెనలా పొంగుకొచ్చింది. "ఇంకా ఏమనాలి? అనవలసిన మాటలన్నీ అన్నావుగదా చాలదూ?" అంది. తల్లి చేతులను తీసిపారేస్తూ గది లోకెళ్లిపోయింది.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్

కె శివలీల

నిను వీడని నీడను నేనే...

"కాలేజీ రిఓపెనింగ్‌డేకు ఓ రోజు ముందే హాస్టల్స్ ఓపెన్ చేస్తాం. మెస్ ఉంటుందో లేదో ఖచ్చితంగా చెప్పలేం. కనీసం పదిమందైనా వస్తే మెస్ స్టార్ట్ చేస్తాం..." అంటూ ఇంకా ఏవో చెబుతున్న హాస్టల్ వార్డెన్ మాటలు ఆ అమ్మాయిలకు వినిపించనేలేదు. 'కనీసం పదిమందైనా వస్తే...' అన్న మాటలే వారి చెవుల్లో గింగురుమంటున్నాయి. ఆ రోజే... వారంతా ఒక నిశ్చయానికొచ్చేశారు. హాస్టల్ రిఓపెనింగ్ రోజే అటెండవ్వాలనుకున్నారు. మాట తప్పకూడదని నిర్ణయించుకున్నారు. అందరూ సెలవుతీసుకున్నారు.

మరి దాదాపు రెండు నెలల తర్వాత... ఆ స్నేహితులంతా అనుకున్న సమయానికే అక్కడికి రాగలిగారా? అందరూ ఒకే మాటమీద నిలబడ్డారా? తెలుసుకోవాలనుకుంటే... లహరి అనుభవం వినాల్సిందే.

"సాయంత్రం ఆరుగంటలవుతోంది. ట్రైన్ దిగాన్నేను. ఈ టైంలో సిటీబస్సులో వెళ్లాలా? ఆ సాహసం చేయదల్చుకోలేదు. 'ఆటో..' అంటూ కేకవేశాను. హాస్టల్ దిశగా రివ్వున దూసుకుపోతోంది ఆటో. చల్లగాలి ఆహ్లాదంగా శరీరాన్ని తాకుతోంది. స్నేహితులందర్నీ కలవబోతున్నందుకు హుషారుగానూ, ఫ్యామిలీ మెంబర్సును వదిలి వస్తున్నందుకు దిగులుగానూ ఉంది. నా ఆలోచనలకు బ్రేక్ పడింది. కారణం ఆటో సడెన్ బ్రేక్‌తో ఆగిపోవడం. ఆటో అద్దంలోంచి కనిపిస్తోంది హాస్టల్ మెయిన్ ఎంట్రన్స్. వాచ్‌మన్ ఆటోను లోపలికెళ్లనివ్వట్లేదు. ఎక్కువ లగేజీతో ఉన్నవాటినే లోపలికి రానిస్తారు. చేసేదేంలేక లగేజీతో రోడ్డువెంట నడవడం ప్రారంభించాను. చినుకులు పడుతున్నాయి. సిట్యుయేషన్ ఇంకోలా ఉంటే హాయిగా గంతులేసేదాన్నే... కానీ ఇప్పుడు చిరాగ్గా ఉంది. లగేజీతో బరువుగా నడుస్తున్నాను. ఎవరో ఎదురుపడుతున్నారు. బహుశా స్కాలర్స్ అయ్యుంటారు. కాబట్టి నో క్వశ్చన్ టు ఎక్స్‌పెక్ట్ దైర్ హెల్ప్? కొన్ని ఫర్లాంగుల దూరంలో కనిపించింది మా హాస్టల్ బ్లాకు. మూడంతస్థుల భవనం... ఏపుగా పెరిగినచెట్లు.. రాలిపోయిన ఆకులు... గుబురుగా ఉన్న పూలమొక్కలు... పావురాళ్ల అరుపులు... 'బూత్ బంగ్లాలా' ఉందే.. అవును, ఆ సమయంలో నాకు స్ఫురించిందదే... వెంటనే మెస్ వైపు చూశాను. మూసి ఉన్న తలుపులు వెక్కిరించాయి. ఇక అయిపోయింది నా పని. ఆకలికి మాడి చావాల్సిందే. ఈ రాత్రిపూట వర్షంలో ఎక్కడికెళ్లాలో ఏంటో... అని ఆలోచిస్తూ హాస్టల్ వైపు చూశాను. ఎంట్రన్స్ దగ్గర ఓ కుర్చీ ఉంది. సాధారణంగా అక్కడే మా మాట్రిన్ కూర్చుంటారు. అంటే మాట్రిన్ వచ్చారన్న మాట. ఆనందంగా అనుకుంటూనే పక్కకు చూశాను. ఏదో ఆకారం... రాతిచప్టా మీద పడుకుంది. దగ్గరికెళ్లడమా... వద్దా? కొంపతీసి భూతం కాదుకదా... ఆ మాట అనుకోగానే వెన్ను జలదరించింది. చిరుచెమట్లు పోశాయి. ఆ భవనం, చెట్లు భీకరంగా కనిపించసాగాయి. ఇంతలో వినిపించిందా పాట. "నిను వీడని నీడను నేనే... కలగా మెదిలే కథ నేనే..." చుట్టూ చూశాను. ఎవరూ కనిపించట్లేదు. దూరంగా హాస్టల్ మెయిన్ ఎంట్రన్స్ కనిపిస్తోంది. వాచ్‌మన్ అస్పష్టంగా కనిపిస్తున్నాడు. 'నా భ్రమ కాబోలు...' అదిరిపడుతున్న గుండెల్ని అదుపులో పెట్టుకునే ప్రయత్నమది. కానీ మళ్లీ అదే... అవును అదే పాట బిగ్గరగా వినిపిస్తోంది. కంగారుగా హాస్టల్‌వైపు చూశాను. నరిగ్గా... అప్పుడే గమనించాన్నేను. ఆ ఆకారం అస్పష్టంగా కదులుతోంది... అంతే... లగేజీ అక్కడొదిలేసి పరుగు లంకించుకున్నాన్నేను. నావెనుకే ఎవరో పరుగెడుతున్న ఆలాపన. కొంపతీసి ఆ ఆకారం కాదుకదా. అదే అయినా ఇంత త్వరగా నా దగ్గరికి రాలేదుగా. ఏమో నిజంగా భూతమే అయితే రాగలుగుతుందేమో.... ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని పరిగెడుతున్నాను. వెంబడిస్తున్నట్లుగా... నా అడుగులతో పాటు వేరే అడుగుల శబ్దం. ఆశ్చర్యం.. పాట కూడా వెంటాడుతోంది. నా శక్తికొద్దీ పరుగుతీస్తున్నా. "హెల్ప్..." హీన స్వరంతో అరుస్తున్నా... "ఆగు... నేనే..." అంటూ వెనుకనుంచి అరుస్తోందా ఆకారం.

ఇంతలో ఒక ఆటో నెమ్మదిగా లోపలికొస్తోంది. కొంతదూరంలో ఆగిపోయింది. ఆటోలోంచి ముగ్గురమ్మాయిలు దిగారు. ఓ అమ్మాయి నాకెదురుగా నడుస్తోంది. ఆమె... నా స్నేహితురాలు నీరజ. ఆమె దగ్గరగా వచ్చి నన్ను పట్టుకుని "నీ..ర..జా..." అంది. నా గొంతులోంచి మాట పెగల్లేదు. ఆరిపోతున్న పెదాల్ని తడిచేసుకుంటూ భయంగా వెనక్కు చూసేంతలో... నన్ను గట్టిగా పట్టుకుందా ఆకారం... కెవ్వున అరిచాన్నేను. నీరజ నవ్వుతోంది. ఆ ఆకారం... మెడలో వాక్‌మన్, జీన్స్‌ప్యాంట్, హైహీల్స్‌లతో ఉంది. అది నా రూమ్మేట్ రజిత. "...కలగా మెదిలే కథనేనే..." అంటూ పాట పూర్తయిన వెంటనే ఎఫ్‌ఎమ్ ఆర్‌జె మాట్లాడుతున్నాడు.

'నువ్వు లగేజీ మోసుకుంటూ నడవలేక నడుస్తున్నప్పుడే చూశాన్నేను. చాలాసార్లు పిలిచాను. నువ్వేమో పలకలేదు. బహుశా నీకు వినబడలేదేమో అనుకుని ఎఫ్‌ఎం వింటూ నడుస్తున్నాను. హాస్టల్ క్లోజ్ చేసుంది. నువ్వేమో అలాగే నిలబడిపోయావ్. నిన్ను భయపెడదామని ఓ చెట్టు వెనుక దాక్కున్నాను. ఇంతలో ఈ పాటొచ్చింది. ఇంకేముంది సౌండ్ పెంచాను. నువ్వేమో నిజంగానే జడుసుకున్నట్లున్నావ్. నేను మళ్లీ చెట్టు వెనుకనుంచి చూసేసరికి నువ్వు పిటి ఉష లెవెల్లో పరిగెత్తడం ప్రారంభించావ్. ఇంతలో హాస్టల్ ఎంట్రన్స్ దగ్గరనుంచి ఓ ఆకారం గబగబా నడుస్తూ కనిపించింది. కొంపదీసి దెయ్యమేమోనని నేనూ నీ వెంటే పరుగుతీశాను. ఈ ఎఫ్‌ఎంలో పాట అలా కంటిన్యూ అవుతూనే ఉంది'' ఎవరో తరుముతున్నట్లుగా చెబుతోందా అమ్మాయి. 'ఇంతకీ... ఆ ఆకారం ఎవరిది చెప్మా' అని వెనక్కి తిరిగి చూశాం. 'స్టూడెంట్స్ ఎంతమంది వస్తారో చూసి నాకు ఇన్‌ఫామ్ చేయమని వార్డెన్ నన్ను ఈ పూట ఇక్కడ ఉండమన్నారండీ' అంటూ దూరంనుంచే అరుస్తూ, వగరుస్తూ చెబుతున్నాడతను. 'అంటే ఆ ఆకారం వాచ్‌మన్‌దా?! చీకట్లో పాట విని తనూ జడుసుకున్నాడన్నమాట...' అనుకుని ఒక్కసారిగా 'గొల్లుమని నవ్వాం" అంటూ ముగించి నవ్వింది.

❋

సినిమా కబుర్లు

చందు

హాస్యనటి **రమాప్రభ** చెప్తోన్న కబుర్లు....



మౌనంగా ఉండడం ఉత్తమం

జీవితంలో సైలెంట్‌గా ఉండడమంత ఉత్తమమైంది మరోటి లేదు. అందుకే పెద్దలు 'మౌనంగా ఉండడం ఉత్తమం' అని చెప్పారు. ఒకప్పుడు నాకీ మాట అర్థం కాలేదు. ఇప్పుడు తెలుస్తోంది. ఎవరేమన్నా... ఏం మాట్లాడినా... ఒక నవ్వు నవ్వేసి మెదలకుండా ఉండడం మంచిది.

ఈ కాలంలో ఏం మాట్లాడినా చాలామందికి తప్పుగా తోస్తోంది. మాట్లాడి వ్యతిరేకతను కోరి తెచ్చుకోవడం ఎందుకు? జీవితంలో సైలెంట్‌గా ఉండడమంత ఉత్తమమైంది మరోటి లేదు. అందుకే పెద్దలు 'మౌనంగా ఉండడం ఉత్తమం' అని చెప్పారు. ఒకప్పుడు నాకీ మాట అర్థం కాలేదు. ఇప్పుడు తెలుస్తోంది. ఎవరేమన్నా... ఏం మాట్లాడినా... ఒక నవ్వు నవ్వేసి మెదలకుండా ఉండడం మంచిది. లేకపోతే అందరూ శత్రువులే అవుతారు. ఎవరైనా సరే నా జనరేషన్‌కి తగ్గట్టు ఉంటేనే వాళ్ళతో మాట్లాడతా. లేకపోతే సైలెంట్‌గా వుండిపోతా. మేం పదకొండుమంది సంతానం. ఫ్యామిలీలో ఏమన్నా చిన్న చిన్న గొడవలొస్తే ఓ అరగంట తర్వాత 'చాలు చాల్లే... ఆపు నీ రోషం... రా... వచ్చి తిను...' అంటాం. అరగంట దాటితే ఆ కోపం, పౌరుషం తగ్గిపోతాయి. అలాగే స్నేహితుల మధ్య గొడవలొస్తే... 'తగ్గిందా నీ కోపం... రా... షాపింగ్‌కి వెళదాం...' అంటాం. కానీ ఈ కాలపిల్లలు చాలామంది పగ, ప్రతీకారాలను పెంచుకుంటున్నారు. అహం, పౌరుషం బాగా పెరిగిపోతున్నాయి. అప్పుడూ మానవుడే. ఇప్పుడూ మానవుడే. సిక్స్త్ సెన్స్ అప్పుడూ, ఇప్పుడూ వుంది. కానీ భావజాలం ఎందుకు మారింది? రాజకీయాలు, హత్యలు, గొడవలు నేను పుట్టినప్పటి నుంచీ చూస్తున్నాను. అయితే పగ, ప్రతీకార వాంఛ ఇప్పుడెందుకు ఎక్కువయ్యాయి?! ఆలోచిస్తే జనాభా పెరుగుదల కూడా ఓ కారణమన్పిస్తుంది. అలాగే కష్టపడకుండా డబ్బులు రావాలని చాలామంది కలలు కంటున్నారు. దీంతో ఒకరిపట్ల మరొకరు ఈర్ష్యాద్వేషాలను పెంచుకుంటున్నారు. దీంతో కసి పెరుగుతోంది. అది పగ, ప్రతీకారాలకు దారితీస్తోంది. ఆ కాలంలో ఉమ్మడి కుంటుబాలు ఉండేవి. కుటుంబ సభ్యుల్లో ఎవరికి చెడు జరిగినా అరగంటలో పరిష్కారమయ్యేది. ఇప్పుడు అందరూ ఒంటరులైపోతున్నారు. ఫ్లాట్లలో చనిపోతుంటే దుర్గంధం వస్తేగానీ న్యూస్ బయటకి రావడంలేదు.

మాటలు చేష్టలు మోడ్రన్‌గా ఉంటే...

మోడ్రన్... మోడ్రన్ అంటున్నారు. స్వార్థంగా ఉంటూ, సంకుచితంగా ఆలోచిస్తూ అవసరానికి తగ్గట్టు నడుచుకోవడమే కొత్తదనమా?! మాటలు, చేష్టలు మోడ్రన్‌గా ఉంటే కుటుంబం నాశనం అయిపోతుంది. స్విమ్మింగ్‌పూల్ డ్రస్ వేసుకున్న వాళ్ళందరూ చెడ్డవాళ్ళని, శరీరమంతా కప్పుకు తిరిగే ఆడవాళ్ళందరూ మంచి వాళ్ళని నిర్వచించడం సరికాదు. ఎవరు మంచివాళ్ళో, ఎవరు మంచి వాళ్ళు కాదో నాకు తెలుసు. ఇతర్లు చాలామంది కంటే సినిమావాళ్ళు వెయ్యిరెట్లు బెటర్ అని చెప్పగలను. పది కోట్ల జనాభాలో సినిమాకు సంబంధించి ఓ 50 మందికి పేరు ప్రఖ్యాతులుంటాయి. మేం పాపులర్ వ్యక్తులం గనుక మా జీవితాలు ఫోకస్ అవుతున్నాయి.

పెళ్ళి ఒక మంచి సంఘటన - అలాగే విడాకులూ...

43 ఏళ్ళుగా నటిస్తూనే ఉన్నా. సుమారు 1500 చిత్రాల్లో నటించాను. 'ఓ సీత కథ', 'ఇద్దరు అమ్మాయిలు', 'కళ్యాణ మండపం' తదితర చిత్రాలు గుర్తింపునిచ్చాయి. హీరోయిన్‌గా నటించకపోతేనేం... ఆమెకు 50 సన్నివేశాలుంటే నాకున్న నాలుగైదు సన్నివేశాలే చిత్రంలో ప్రాధాన్యత నంతరించుకుంటాయి. ఇలా ఓ వంద చిత్రాలుంటాయి. ఫలానా పాత్ర ఇష్టం... ఫలానా సినిమా గుర్తింపు తెచ్చిందని చెప్పడానికి వీలులేదు. ప్రతి పాత్రా నేను ఎంజాయ్ చేసి నటించినవే. నిజ జీవితంలో విషాదం, అవమానం, అపజయాలను కూడా బాగా ఎంజాయ్ చేశాను. చేయకపోతే ఈరోజు మీ ముందు ఇంత కళగా కనబడేదాన్ని కాదు. నా పెళ్ళి ఒక మంచి సంఘటన. అలాగే నా విడాకులు కూడా ఒక మంచి సంఘటనే. 'ఓ పేద మగాణ్ణి ఒక షావుకారు ఆడది పెళ్ళి చేసుకోకూడదు' అన్న పాఠాన్ని నా పెళ్ళి నేర్పింది. 'ఏంటండీ ఇవన్నీ కేర్ చేయకూడదు' అని కొందరు ఓదారుస్తూ ఉంటారు. వెనకాల 50 కోట్లు పెట్టుకుని తేలిగ్గా సలహాలిస్తారు. 'ఆఁ అవన్నీ పట్టించుకోకండి' అంటారు మరొకరు.

(ఇంకా వుంది)



చిన్నారులూ... ఇవాళ మీకు కొంచెం పని ఎక్కువే వుండేట్టుంది. పక్కన ఒకేలా కనిపిస్తున్న అబ్బాయిలు ఇద్దరున్నారు. కానీ వారిద్దరిలో ఆరు తేడాలున్నాయి. అవి ఎక్కడో, ఏంటో కనిపెట్టాల్సింది మాత్రం మీరేనర్రా! మరి ఆలస్యం ఎందుకంట. పెన్నో పెన్సిలో తీసుకుని తేడాలు గుర్తించాలిమరి.



ఆరు తేడాలు ఏవో!

అవి ఎక్కడున్నాయి?



నేస్తాలూ...! ఇక్కడ ఓ ఇంటికి నిప్పంటుకుంది. వెంటనే ఆ ఇంటివాళ్లు ఫైర్ స్టేషన్‌కి ఫోన్ చేశారు. అయితే పై బొమ్మలో మంటలను ఆర్పడానికి ఉపకరించే వస్తువులు 8 వున్నాయి (2 ఫైర్ బూట్లు, 2 హెల్మెట్లు, 2 నిచ్చెనలు, 2గొడ్డళ్లు). అవెక్కడున్నాయో గుర్తించి సున్నా చుట్టండే.



కవల చేపలేవబ్బా

మొత్తం త్రిభుజాలెన్ని?



బుజ్జాయిలూ... మీకు లెక్కలు బాగా వచ్చటగదా. పైగా మీకు లెక్కలంటే చాలా ఆసక్తి అని కూడా తెలిసింది అందుకే మిమ్మల్ని ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నాం. టక్కున సరైన జవాబు చెప్పాలి. ఓకేనా పక్కన ఒక పేద్ద త్రిభుజం వుందికదా. అందులో కొన్ని చిన్న చిన్న త్రిభుజాలున్నాయి. మరి మొత్తం త్రిభుజాలు ఎన్నో లెక్కకట్టి చెప్పగలరేమో చూడండి.

జవాబు: 47 త్రిభుజాలు

చిన్నారి చిత్రకారులు

మీరూ ఈ నేస్తాల్లా చక్కటి బొమ్మలేస్తారా? మరైతే ఆలస్యమెందుకు? ఎంచక్కా పోస్ట్ కార్డుమీద బొమ్మ వేసి రంగులు అద్ది మాకు పంపండే. ప్రచురిస్తాం. మా చిరునామా: చిన్నారి చిత్రకారులు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్ నగర్, హైదరాబాద్.



సిహెచ్. వీరాస్వామి, 4వ తరగతి,
మాంటిస్సోరి స్కూల్, నాగారం,
వరంగల్.

కె.క్రాంతి దీపిక, 7వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భట్లపెనుమర్రు, కృష్ణా.

కె.క్రాంతి దీపక్, 8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
భట్లపెనుమర్రు, మొవ్వ మండలం,
కృష్ణా.

దారి కనుక్కోండే

హేయ్ పిల్లలూ... మీకోసం ఓ ఆర్టిస్టు అంకుల్ ఒక చక్కటి బొమ్మ పంపారు. కాకపోతే ఆయన మీకో పజిల్ పెట్టారర్రా! ఇక్కడ డాల్ఫిన్లు వున్నాయి కదా. పెద్ద డాల్ఫిన్ దగ్గర బయలుదేరి గజిబిజి దారులు దాటుకుంటూ... చిన్న డాల్ఫిన్‌లోంచి బయటికి రావాలి. మరి ప్రయత్నించండి.



రంగులేసేద్దాం

హలో... పైన ఓ మెజీషియన్ చక్కగా ప్రదర్శన ఇస్తున్నాడుకదూ. కానీ ఆయనకు చాలా కోపంగా వుందంట. ఎందుకంటే తన బొమ్మకు రంగులు వెయ్యలేదని. మరి ఆయన కోపం పోవాలంటే... మనం తన బొమ్మకు అదిరిపోయే రంగులేయాలి. సరేనా!

అట్టమీది కథ

కాకర్లమూడి విజయ్

దోమ కుట్టిందా?!

చికన్ గున్యా.. చికున్ గన్యా. పేరెలా పిలిచినా ఈ పదం ఈనాడు ప్రతి నోట్లోనూ నానుతోంది. ఈ పేరుతో వచ్చే వ్యాధి దాదాపు ప్రతి ఇంట్లోనూ కనిపిస్తోంది. ఈ వ్యాధి సోకినవారిని జ్వరంతో వేడెక్కిస్తోంది, చలితో వణికిస్తోంది, వాంతులతో నీరసపరుస్తోంది, కీళ్ళనొప్పలతో పీడిస్తోంది.

ఆరోగ్యామాత్యులు ఆంధ్రదేశంలో చికన్‌గున్యా వ్యాధిగ్రస్తులు 50వేల వరకూ ఉన్నారని చెప్తున్నప్పటికీ లక్షాయాభైవేల పైచిలుకేనన్నది వాస్తవరూపం. ఇంతకుమునుపు ఎన్నోరకాల జ్వరాలు, విషజ్వరాలు (వైరల్ ఫీవర్) వచ్చినా, ప్రజానీకాన్ని ఇంతగా ఇబ్బందిపెట్టిన జ్వరం మాత్రం ఇదే.

ఈ వ్యాధి పేరు, దాని కారకురాలైన వైరస్ పేరే చికున్‌గున్యా. పేరు, వ్యాధి కొత్తది కావడం, ఈ వ్యాధి ప్రబలేముందే బర్డ్‌ఫ్లూ వ్యాధి పుకార్లు రావడంతో దీనిపేరు చికెన్‌గున్యాగానూ, చికెన్‌వల్ల వస్తుందనే అపోహతోనూ ఉన్నారు. వాస్తవానికి చికెన్‌కీ, చికున్‌గున్యాకీ ఎలాంటి సంబంధమూలేదు.

టాంజానియా, మొజాంబిక్ ప్రాంతాల్లో ఉండే 'మాకొండే' తెగవారి భాషలో 'చికున్‌గున్యా' అంటే ముడుచుకోవడం అని అర్థం. ఈ వ్యాధి సోకినవారు కీళ్ళనొప్పులవల్ల ముడుచుకుంటారు కాబట్టి ఇలా పేరు పెట్టి వుండొచ్చు. అసలీ వ్యాధి మొదటిసారి వచ్చిందే మాకొండేవారికి. అదీ 1952లో. దీని పూర్తి పరిశోధన వివరణ మాత్రం 1955లో లభించింది.

చికున్‌గున్యా ఒక వైరల్ వ్యాధి. ఈ వ్యాధికారక వైరస్‌ను తీసుకొచ్చే వాహకం దోమ. ఇప్పటివరకూ మనకు రెండు రకాల దోమలు తెలుసు. మలేరియా వ్యాప్తిచేసే అనాఫిలిస్, ఫైలేరియా వ్యాప్తిచేసే క్యులెక్స్. ఇక డేంగీ, ఎల్లో ఫీవర్ వంటి వైరస్ జబ్బులను మోసుకొచ్చే మూడవరకం దోమ ఈడీస్ గురించి ఈమధ్యే వెలుగులోకి వచ్చింది. ఈ దోమే చికున్‌గున్యాని కూడా వ్యాప్తిచేస్తుంది.

లక్షణాలు: జ్వరం (కొందరికి ఉండకపోవచ్చు), తలనొప్పి, నీరసం, వామ్టింగ్ సెన్సేషన్ లేదా వాంతులు, కండరాలనొప్పులు, కందిపోవడం, కీళ్ళనొప్పులు, వణికించే చలి. ఈ వైరస్ దోమ కాటువల్ల మనిషిలో ప్రవేశించిన 2-12 రోజుల లోపు వ్యాధి లక్షణాల్ని కలిగిస్తుంది. కానీ సాధారణంగా రెండుమూడు రోజుల్లోనే లక్షణాలు కనిపిస్తాయి. వ్యాధి తగ్గినాగానీ కీళ్ళనొప్పులు మాత్రం కొన్ని నెలలపాటు కొనసాగవచ్చు. ఈ జ్వరంవల్ల

ప్రపంచంలో చికున్‌గున్యా

చికున్‌గున్యా ఆఫ్రికాలోని టాంజానియాలో 1952లో తొలిసారి కనిపించింది. ఆ తరువాత 1999లో మలేషియాలో కనిపించింది. మలేషియాలో ఈ వ్యాధి 27మందికి సోకింది. మళ్లీ 2005లో హిందూమహాసముద్రంలోని 'రెయూనియన్' అనే ఫ్రెంచి ద్వీపంలో కనిపించింది. అదే సంవత్సరంలో మారిషస్, మడగాస్కర్, సీషెల్స్ ద్వీపాల్లో వ్యాపించింది.

2005-06లో భారతదేశంలో అందునా దక్షిణ భారతంలో మరీ ప్రత్యేకించి కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లలో ఈ వ్యాధి అనూహ్యంగా వ్యాపించింది. నెల్లూరు, ప్రకాశం, ఇప్పుడు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో మూడులక్షలకు పైగా మందికి ఈ వ్యాధి సోకింది.

అంతమాత్రాన ఈ వ్యాధి భారతదేశానికి కొత్తకాదు. దీన్ని తొలిసారి 1961లోనే కలకత్తాలో చూశారు. అయితే ఆ తర్వాత అడపాదడపా కనిపించినా, చివరిసారిగా కనిపించింది మాత్రం 1971లో. తర్వాత దశాబ్దాలపాటు కనిపించకపోయేసరికి ఉపఖండంలో ఈ వ్యాధి అదృశ్యమైపోయిందనే అనుకున్నారు. కానీ డిసెంబరు 2005లో ఆంధ్రప్రదేశ్‌లో మొదట చికున్‌గున్యా కేసు నమోదైంది. ఆపైన ఇప్పటివరకూ అది దక్షిణభారమంతా విస్తరిస్తూనే ఉంది.

చనిపోయే అవకాశమున్నట్లు శాస్త్రీయ దాఖలాలు లేవు. పైగా ఒకసారి గున్యాజ్వరం వచ్చినట్లయితే మళ్ళీ రాకుండా శరీరం సిద్ధపడుతుందని తెలుస్తోంది.

నివారణ: గున్యా జ్వరానికి నిర్ధారిత వాక్సిన్‌గానీ, ఇతర మందుగానీ ఇంతవరకూ లేదు. కానీ వ్యాధిలక్షణాలకు మాత్రం పారాసిటమాల్, ఐబుప్రొఫెన్, క్లోరోక్విన్ వంటి మందులు వాడవచ్చని నిపుణులు అంటున్నారు. సరైన విశ్రాంతి, నీరు, పండ్లరసాలు జ్వరాన్ని, నొప్పినీ తగ్గించే మందులూ వాడితే సరిపోతుంది. అంతేతప్ప యాంటీబయాటిక్‌లు వాడకూడదని కొందరి సలహా. వైరల్ జబ్బులకు యాంటీబయాటిక్‌లు పనిచేయవు. అయితే ఈ వ్యాధి మనిషిని ఎంత నీరసపరుస్తుందంటే - కొందరికి సెలైన్‌ద్రవం ఎక్కించవలసిన అవసరమూ రావచ్చు. అలాంటి పరిస్థితి రాకుండా వుండాలంటే మాత్రం కాస్త మనసు చేసుకుని కొద్దిగానైనా భోజనమో, బ్రెడ్డో తినాలంటున్నారు వైద్యులు.

వ్యాధి వ్యాప్తి తీవ్రమౌతున్నకొద్దీ 'నివారణా మందులు' ప్రత్యక్షమయ్యాయి. హోమియో మందులు నివారణాచర్యగా ఇస్తున్నారు. కానీ వ్యక్తి శరీరతత్వం, ఇతర పరిస్థితులవల్ల అందరికీ ఆ మందులు విజయవంతంగా పని చేయకపోవచ్చు.

మరి ఈ వ్యాధి రాకుండా ఆపడం ఎలాగంటే దోమలు కుట్టకుండా జాగ్రత్తపడటమే. ఈడీస్ దోమలు సాధారణంగా పగటిపూట కుడతాయి. ఇతర దోమలూ పగటిపూట కుట్టినా అవి రాత్రివేళల్లో ఎక్కువ కుడతాయి. కాబట్టి దోమలను తరిమే పొగలు, వాయువులు, రసాయనాలు, వగైరాలు పగటిపూట కూడా వాడితే మంచిది.

మన పరిసరాల్లో ఎక్కడా నీరు నిలువకుండా చూసుకోవాలి. దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టాలి.

సామాన్య ప్రజల్లో మాత్రం ఈ వ్యాధి పైన కంటే ప్రభుత్వం అలసత్వంపైనే కోపం ఎక్కువగా ఉంది. "వర్షాలొస్తే దోమలొస్తాయని తెల్వదా? గవి రాకుండ జెయ్య చాతకాదా?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశాడు రాములు. ఈ వ్యాధిపట్ల సరైన అవగాహన లేకపోవడంవల్ల అటు ప్రజల్లోనూ, ఇటు వైద్యుల్లోనూ కూడా భయం కలుగుతోంది.

"నాకు రెండునెలల క్రితం చికున్‌గున్యా వచ్చింది. కానీ అప్పుడు ఈ వ్యాధిగురించి నాకే కాదు, డాక్టరుకూ తెలీదు. ఏవేవో మందులు వాడి, తగ్గకపోతే నర్సింగ్‌హోంలో చేర్పించారు. దాదాపు 8 వేల బిల్లయింది. ఇంకా కీళ్ల నొప్పులు పూర్తిగా తగ్గలేదు" అంది లక్ష్మి.

"వణికించే చలిజ్వరం రావడంతో మలేరియానేమో అనుకునేలా చేసినా, విపరీతమైన కీళ్ల నొప్పులు, భుజం నొప్పి, తలనొప్పి భరించలేనివిగా ఉంటాయి. ఆకలి మందగించడం, నీరసం తోడై మనిషి పూర్తిగా లేవలేని పరిస్థితిలో ఉంటాడు" అన్నారు డాక్టర్ గంగాధర్.

వ్యాధుల్ని వ్యాపింపజేసే మన రక్తసంబంధీకులు

మానవులకు అనేక వ్యాధుల్ని సంక్రమింపజేసేవి దోమలు. అసలు వ్యాధికారకాలు బాక్టీరియా, వైరస్, ఇతర ఏకకణ జీవులైనా వాటిలో చాలావాటిని మానవులవరకూ చేర్చేవి దోమలే.

దోమలు దాదాపు 100 మిలియన్ సంవత్సరాలనుండీ ఉన్నాయి. ఈ సుదీర్ఘకాలంలో అవి దాదాపు 3000 రకాలుగా మార్పుచెందాయి. అలాగే కప్పలు, మొక్కలు, మానవులు... ఇలా అనేక జీవుల రసాలను పీల్చుకుంటూ ఎటువంటి వాతావరణంలో అయినా జీవించగలవిగా అభివృద్ధి చెందాయి.

మగదోమలు శాకాహారులు. ఆడదోమలు ప్రొటీన్లకోసం రక్తాన్ని తాగుతాయి. మగవి సరాసరిన 10-20 రోజులు జీవిస్తే, స్త్రీదోమలు 3-100రోజుల వరకూ జీవిస్తాయి. తన జీవితకాలంలో ఆడదోమ రోజుకు 100-300 గుడ్ల చొప్పున 1000-3000 గుడ్లు పెడుతుంది. అందువల్ల వాటి సంఖ్య నిత్యం పెరుగుతూనే ఉంటుంది. పైగా అన్ని దోమనిరోధక మందులూ, పద్ధతులూ అన్ని దోమలపై ఒకేరకంగా పనిచెయ్యవు.

దోమలచూపు బలహీనంగా ఉన్నా, ఉష్ణోగ్రత, వాసన గమనించడంలో అవి దిట్టలు. దాదాపు 30 మీటర్లదూరంనుండి వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ ఎక్కువవ్వడాన్ని అవి వాసనద్వారా గుర్తిస్తాయి. రాత్రివేళలో నిద్రపోతున్నప్పుడు... ఆ గదిలో మనం శ్వాసద్వారా వదిలిన కార్బన్‌డయాక్సైడ్ ఎక్కువై దోమల్ని ఆకర్షిస్తుంది. అలాగే మన ఉష్ణోగ్రతకూడా దోమల్ని ఆకర్షిస్తుంది.

ఈడిస్ ఈజిప్టై: ఈ దోమ ఆఫ్రికాలో పుట్టి ప్రపంచంలోని ఉష్ణప్రాంతాలో బాగా విస్తరించింది. ఇది ఇళ్ళలో నివాసం ఏర్పరచుకుంటుంది. అందువల్ల పగటిపూట కుట్టడానికి సంశయించదు. దీనిపై తెల్లని చుక్కల గుర్తులుంటాయి. ఇది డెంగుజ్వరం, ఎల్లోఫీవర్, చికున్‌గున్యా వ్యాధుల వైరస్‌లను వ్యాప్తి చేస్తుంది.

క్యులెక్స్: ఇది సామాన్యంగా కనిపించే దోమ. దీనిద్వారా వెస్ట్‌నైల్ వైరస్, ఫైలేరియాసిస్, జపనీస్ ఎన్‌సెఫలైటిస్, పక్షుల మలేరియా వంటివి వ్యాపిస్తాయి.

అనాఫిలిస్: దాదాపు 400 రకాల జాతులున్న ఈ దోమ అతి సామాన్యంగా కనిపిస్తుంది. ఇందులో 30-40 రకాలు మలేరియాని వ్యాపింపజేస్తాయి.



"కొంత మందిలో జ్వరం ఎక్కువగా ఉండకపోవచ్చు. ఇంకొంతమందిలో శరీరంపై దద్దుర్లు రావచ్చు. ఇలా రకరకాల లక్షణాలుండటం వల్ల కొత్త డాక్టర్లకు వ్యాధిని గుర్తించే విషయంలో ఇబ్బంది ఎదురవ్వొచ్చు. కానీ కీళ్లనొప్పుల ఆధారంగా ఈ వ్యాధిని కచ్చితంగా గుర్తిస్తున్నారు" అన్నారాయన.

చికున్‌గున్యా అంటువ్యాధి కాదు. కానీ వ్యాధి వచ్చినవారు మళ్ళీ దోమలు కుట్టకుండా జాగ్రత్తపడితే వాటిద్వారా మరొకరికి వ్యాపించకుండా వుంటుంది.

కొన్నినెలల కిందట అక్కడక్కడా మాత్రమే కనిపించిన చికున్‌గున్యా ఇప్పుడు విపరీతమైన వేగంతో వ్యాపిస్తోంది. కీళ్లనొప్పులవల్ల నడకలోనూ తేడా వచ్చి, ఇతరుల ముసిముసి నవ్వులకు గురైనా మరో రెండు రోజులకు నవ్వుకున్నవారికీ రావడం ఈ వ్యాధి వేగాన్ని సూచిస్తోంది. మరో విశేషమేమిటంటే ఈ వ్యాధి వచ్చి, తగ్గినవారికీ ఈ వ్యాధి పేరు తెలీకపోవడం, ఇప్పుడు ప్రాచుర్యంలో ఉంది కాబట్టి తమకొచ్చింది చికున్‌గున్యానే అనుకోవడం జరుగుతోంది.

ప్రభుత్వాసుపత్రులదగ్గరా, ప్రైవేటు క్లినిక్‌ల వద్దా బారులుతీరిన వ్యాధిగ్రస్తులు, ఇళ్లలోనే చికిత్స చేయించుకుంటున్న వందలాదిమందిని చూస్తుంటే ఒక చిన్న వైరస్ అదీ జీవం ఉండీ లేనట్లుండే విచిత్రజీవి - మానవమేధను ఎగతాళి చేసినట్లే ఉంది.

శాస్త్రీయంగా అభివృద్ధిచెందీ, తనను తాను జీవులన్నింటిలోకి ఉన్నతమైన జీవిగా పరిగణించుకున్న మానవుడు ప్రకృతిలో నిజంగా ఉన్నతమైన స్థానం కలిగున్నాడా అనేదే సందేహం. సర్వ జగత్తునూ శాసిస్తున్నాననుకునే మనిషికి వాస్తవంగా దేనిమీదా సంపూర్ణాధికారం లేదు. సూక్ష్మాతిసూక్ష్మమైన జీవులముందు ప్రాణహాని భయంతో 'దేహీ' అంటున్నట్లేవుంది.

వందేళ్లక్రితం నుండీ తెలిసిన మలేరియావల్ల ఈనాటికీ ప్రాణాలు కోల్పోతున్నవాళ్లున్నారు. పోలియో, కుష్టు, టీబీ, టైఫాయిడ్, హెపటైటిస్, ఎయిడ్స్, మెదడువాపు, కలరా, బోదకాలు... వంటి తీవ్ర వ్యాధులనుండి జలుబు, అమీబియాసిస్, కండ్లకలక వంటి మామూలు కారణాలవరకు దేన్నీ సంపూర్తిగా, సంతృప్తికరంగా జయించిన దాఖలాలు లేవు.

విచిత్రమేమిటంటే వ్యాధికారకాలకన్నా, ఆ కారకాలను ఇతరులకు సంక్రమింపజేసే వాహకాలవల్లే సమస్య తీవ్రమౌతోంది. ఇన్ని రకాల మందులూ, కీటకనాశనాలూ, ఆర్థిక, అంగబలమూ, ప్రభుత్వ, స్వచ్ఛంద యంత్రాంగమూ, మేథ ఉండి కూడా దోమలను అంతమొందించలేకపోవడం ఆశ్చర్యం. పైగా ఒకపక్క ఎన్నో అపురూపమైన మొక్క, వృక్ష, జంతు జాతులను సమూలంగా నాశనంచేసి వాటిని అంతమొందించలేకపోవడం ఆశ్చర్యం. పైగా ఒకపక్క ఎన్నో అపురూపమైన వృక్ష, జంతు జాతులను సమూలంగా నాశనంచేసి, వాటిని అంతమొందించిన ఘనులం మనమే!

ప్రకృతిలో జీవులకన్నా ప్రకృతే బలమైంది. ఈ విషయాన్ని నిత్యమూ ఏదో రూపంలో ప్రకృతి, మనకు తెలియబరుస్తూనే ఉంది. ప్రస్తుతం చికున్‌గున్యా 'వేవ్' కూడా ఆ విషయాన్నే ప్రకటిస్తోంది.

✳

జీవంలేకపోయినా జడిపించే వైరస్‌లు

వైరస్‌లను జీవులనాలో, జీవంలేనివనాలో ఇంకా తెలీదు. జీవాలకీ, నిర్జీవపదార్థాలకీ మధ్యనున్నాయవి. అతిపెద్ద వైరస్ 450మిల్లీమైక్రాన్ల పరిమాణంలో ఉంటుంది. అంటే అతిచిన్న బాక్టీరియాకంటే అతిపెద్దవైరసే చిన్నది.

వైరస్‌లను 1892లో ఇవనోవ్‌స్కీ అనే రష్యన్ శాస్త్రవేత్త తొలిసారి గుర్తించాడు. వైరస్‌లు అనేకరూపాల్లో ఉండి, అనేక పద్ధతుల్లో వ్యాపిస్తాయి.

జలుబు, చికెన్‌ఫాక్స్ వంటివి గాలిలో రేణువులద్వారా, స్పర్శద్వారానూ, రేబిస్ కేవలం గాయందద్వారానూ, హెచ్ఐవి వంటివి శరీరద్రవాలద్వారానూ వ్యాపిస్తాయి. కానీ చాలామటుకు వైరస్‌లు కీటకాలద్వారా ప్రయాణిస్తాయి. నీళ్ళు, ఆహారం ద్వారా వ్యాప్తిచెందడం అరుదు.

చాలా వైరస్‌లు యాంటీబయాటిక్ చికిత్సకు లొంగవు. శరీరంలో వ్యాధినిరోధక వ్యవస్థ(ఇమ్యూనిటీ) వల్ల వైరస్‌లు తగ్గవచ్చు. కొన్ని వైరస్ వ్యాధులు సోకిన తరువాత శరీరమే వాటికి వ్యతిరేకంగా కొన్ని పదార్థాలను తయారుచేసుకుని స్వయంరక్షణను కలిగించుకుంటుంది. అటువంటి వ్యాధులు ఒకసారి వస్తే మళ్లీరావు.

కొన్నివ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు ఇచ్చి శరీర రక్షణ వ్యవస్థను బలపర్చవచ్చు. చిన్నతనంలో ఇచ్చే డిపిటి, బిసిజి, పోలియోడ్రాప్స్, హెపటైటిస్‌వ్యాక్సిన్ వంటివి అటువంటివే.

కొన్ని వైరల్ వ్యాధులకి అవి వచ్చిన తరువాత వ్యాక్సిన్లు ఇవ్వవచ్చు. రేబిస్ వంటివవి.

కొన్నింటికి మాత్రం అసలు మందేలేదు. అటువంటి వ్యాధులు, వైరస్‌లు తమంతతామే క్షీణించిపోతాయి. చికున్‌గున్యా అటువంటిదే. కొన్నిమాత్రం మరింత సంక్లిష్టత సృష్టిస్తాయి. హెచ్ఐవి అందుకుదాహరణ.

రేబిస్, పోలియో, జలుబు, ఫ్లూ, న్యుమోనియా(ఒకరకం). స్మాల్‌ఫాక్స్, చికెన్‌ఫాక్స్, మీజిల్స్, ఎన్‌సెఫలైటిస్, హర్పిస్, మంప్స్, కంజెంక్టివైటిస్, హెపటైటిస్, ఎల్లోఫీవర్, డెంగీఫీవర్, చికున్‌గున్యా, హెచ్ఐవి, ఎబోలా... ఇలా ఎన్నో వ్యాధులు వైరస్‌లవల్ల మానవులకి వస్తాయి. మొక్కలకీ, ఇతర జంతువులకీ మరెన్నో!

ఆరోగ్యం



వేదగిరి రాంబాబు

కులమతాలకు అతీతంగా చూడాలి...

శ్రీమతి స్వప్న, వయసు 23, మార్చి6, 2003న పెళ్లైంది. మూడోరోజే పురుగులమందు తాగింది. 9వ తేదీన ఆమె బ్రెయిన్‌డెత్ చెందినట్లు నిర్థారించారు. ఆమె తండ్రి రామప్పగుడిలో పూజారి. తన కుమార్తె మరణించింది. మరికొందరికైనా మంచిచేయాలనే ఉద్దేశంతో తన కుమార్తె కళ్లూ, మూత్రపిండాలూ, కాళేయమూ దానం చేసారు.

భగత్‌సింగ్. 31 సంవత్సరాల యువకుడు. ఎలక్ట్రికల్‌ఫోల్ నుంచి పడిపోయాడు. మే29, 2003న బ్రెయిన్‌డెత్ చెందాడు. మోహన్‌ఫౌండేషన్‌వాళ్లు కౌన్సిలింగ్ ఫలితంగా అతని బంధువులు బగత్‌సింగ్ కళ్లనూ, మూత్రపిండాలనూ, కాళేయాన్నీ దానం చేసారు.

విజయలక్ష్మీరాజ్. వయసు 67. సంఘసేవకురాలు న్యాయమూర్తిగా పనిచేశారు. హెమరేజ్‌తో విజయవాడ ఆసుపత్రిలో చేరారు. 2003 ఆగస్టు12న ఆమె బ్రెయిన్‌డెత్ చెందారు. బంధువులు ఆమె కళ్ళూ మిగతా అవయాల్ని దానం చేశారు.

నూకరాజు. 55 ఏళ్ల వ్యక్తి. సెరిబ్రెల్‌హెమరేజ్‌తో బాధపడుతుంటే డిసెంబర్17, 2003న హైదరాబాదులోని గ్లోబల్ ఆసుపత్రిలో చేర్చారు. డిసెంబర్23న బ్రెయిన్‌డెత్ చెందారాయన. కళ్ళూ, కాలెయాన్ని బంధువులు దానం చేసారు.

కృష్ణ. డ్రైవర్. ఫిబ్రవరి3, 2004న తూప్రాన్ దగ్గర యాక్సిడెంట్‌కు గురయ్యారు. నిమ్స్‌లో చేర్పించారు. రెండురోజుల తర్వాత బ్రెయిన్‌డెత్ చెందాడు. అతని సోదరుడు బ్రెయిన్‌డెత్ అయిన వ్యక్తి అవయవాల్ని దానం చేసాడు. అన్ని అవయవాల్నీ దానం చేసిన మొదటివ్యక్తి మనరాష్ట్రంలో అతనే.

లోకమాన్య, పూణె నివాసి. విపరీతమైన తలనొప్పి, రక్తస్రావంతో 2004 ఫిబ్రవరి 23న ఆసుపత్రిలో చేరారు. 25వ తేదీన బ్రెయిన్‌డెత్ చెందారు. ఆయన శ్రీమతి రేఖాసర్దార్. మోహన్‌ఫౌండేషన్ కోఆర్డినేటర్స్ కౌన్సిలింగ్‌తో అవయవదానానికి ఒప్పుకున్నారు. ఫిబ్రవరి 26న మూత్రపిండాలూ కళ్ళూ దానం చేసారు.

ఇలా ఎందరో వ్యక్తులు అవయవదానం చేశారు. చిరంజీవులయ్యారు. కొంతమంది బ్రెయిన్ డెత్ అయిన వ్యక్తుల తాలూకు బంధువులను మోహన్ ఫౌండేషన్ వ్యక్తులు కౌన్సిలింగ్ చేసారు. ఫలితం లేకపోయింది. వాళ్లు మరణించిన వ్యక్తుల తాలూకు అవయవాలను దానంచేయడానికి అంగీకరించలేదు. కారణాలేంటో పరిశీలిద్దాం...

ఆర్థిక ఇబ్బందులు పడుతూ, బాధల్లో మునిగిపోయి, దీనివల్ల ఎటువంటి లాభం కలగదని భావించి, అంగీకరించని వాళ్లు కొందరు. మరికొంత మంది ఎక్కువ సేపు కౌన్సిలింగ్ చేసిన తర్వాత గానీ అంగీకారం తెలుపలేరు. అప్పటికే వెంటిలేటర్స్‌మీద ఉన్న వాళ్ల బంధువుల గుండె ఆగిపోయిన సంఘటనలూ ఉన్నాయి. బ్రెయిన్ డెత్‌తో బాటూ గుండె ఆగిపోయి దానానికి పనికిరాకుండా పోయిన వాళ్లూ ఉన్నారు. అలాగే ఆత్మహత్యతో ప్రాణాల్ని పోగొట్టుకుని కొన్ని అవయవాలు దానం చేయడానికి పనికిరాకుండా పోయిన వాళ్లున్నారు. వైద్యులు బ్రెయిన్‌డెత్ అని నిర్ధారించినా ఇంకా ఆశతో ఉండిపోయి రోగి గుండె ఆగిపోవడంతో దానం చేయలేకపోయినవాళ్లూ ఉన్నారు. కొన్ని మతపరమైన నమ్మకాలతో అవయవదానం చేయని వాళ్లూ ఉన్నారు.

అవయవ స్వీకర్తలు లేకపోవడం వల్ల దానాన్ని స్వీకరించని సందర్భాలూ ఉన్నాయి. వీటన్నింటినీ కలుపుకుని మనం ఆలోచిస్తే మనకి కొన్ని విషయాలు అర్థమౌతాయి. ఇది దానం అన్నారు కాబట్టి ఇచ్చేవాళ్లు, పుచ్చుకునే వాళ్లకూ మధ్య ఎటువంటి ఆర్థికలావాదేవీలూ ఉండకూడదు. బ్రెయిన్ డెత్ అని వైద్యనిపుణులు నిర్ధారించిన తర్వాత ఎక్కువగా ఆలోచించకూడదు. కుల, మతపరమైన మూఢనమ్మకాలకు అతీతంగా ఆలోచించాలి. చనిపోయినవాళ్ల అవయవాలు బూడిదయిపోతాయి. లేదా మట్టిలో కలిసిపోతాయి. అలాచేసే బదులు ఆ అవయవాల వల్ల మరొకరి ఆరోగ్యం కుదుటపడుతుందంటే వాటిని దానం చేయడం మానవత్వమేకదా? అవయవాలు పూర్తిగా పాడైపోయి మార్పిడి కోసమెదురు చూస్తున్న వాళ్లను గుర్తించి, రాష్ట్రపరంగా, దేశపరంగా ఒక రిజిస్టర్‌ను ఉంచడం అవసరం. అవసరాన్ని బట్టి అవయవాలను ఎవరికి ముందు దానం చేయాలో నిర్ధారించవచ్చు. *



కథ

కారంపూడి వెంకట రాందాస్

ఈజీ చైర్‌లో తీరిగ్గా కూర్చున్నాడు కృష్ణమూర్తి. కిటికీ గుండా బయటికి చూస్తూ కాఫీ తాగుతున్నాడు. నిత్యం చూసే దృశ్యమే అయినా ఎందుకో రోజూ కొత్తగానే అనిపిస్తుంది. సృష్టిలో చాలా అందమైన చెట్టేదంటే వటవృక్షమనే చెప్పాలి. అదే ఇంటెదురుగా ఉంది. దాన్నే అతడు రోజూ చూసేది. హద్దూ అదుపూ ఏమీ లేనట్టు శాఖోపశాఖలుగా విస్తరించిన ఆ చెట్టుని చూస్తే కృష్ణమూర్తికి మహదానందం. దాని అందాన్ని రోజుకి ఒకసారైనా తనివితీరా చూడందే అతడు నిద్రపోడు.

ఈమధ్య సరిగ్గా సాయం సమయానికి ఎక్కణ్ణించో ఓ పక్షి ముక్కున చిన్న కర్రపుల్లలతో ఆ చెట్టు దగ్గరికి రావడం, ఓ కొమ్మ మీద ఒక్కొక్క పుల్లనీ పెట్టి వెళ్లడం గమనిస్తున్నాడు కృష్ణమూర్తి. మొదట్లో అంతగా పట్టించుకోలేదు. రోజూ ఆ పక్షి అదే సమయానికి అక్కడికొచ్చేసరికి అది ఏం చేస్తున్నదోనన్న కుతూహలం మొలకెత్తింది. మరో రెండ్రోజుల్లోనే అతడికి అర్థమైంది అది చేసే పని. అదే... ఆ పక్షి అక్కడ గూడు కడుతోందని!

అదిగో... సరిగ్గా అప్పుడే అనిపించింది కృష్ణమూర్తికి. తానూ సొంతగూడు ఎందుకు కట్టుకోకూడదని? జ్ఞానంలేని పక్షే పరాయిగూడులో ఉండటానికి పౌరుషపడితే, మనిషైవుండి, అంతో ఇంతో సంపాదిస్తూ సొంతగూడు గురించిన ఆలోచన తనకి ఇంతవరకు కలగలేదేమిటి? ఎందుకో ఆ పక్షిని చూశాక అతడికి ఓ ఇల్లు కట్టుకోవాలనే కోరిక బలంగా పుట్టింది.

పదేళ్ల క్రితం ఉద్యోగరీత్యా భాగ్యనగరానికి భార్యాపిల్లలతో వచ్చిన దగ్గరనుండి అద్దింట్లోనే కాలం వెళ్లదీస్తున్నాడు కృష్ణమూర్తి. ఈ పదేళ్లలో ఏ ఇరవై ఇళ్లో మారాడు. నీళ్లు వాడొద్దని కొందరూ... కరెంటెక్కువ కాల్చొద్దని ఇంకొందరూ... రాత్రులు ఆలస్యం కాకుండా సమయానికి ఇల్లు చేరాలని మరికొందరూ... ఇలా నానారకాలైన కండిషన్లకు తలొగ్గుతూ నెట్టుకొస్తున్నాడు. ఇంటి ఓనర్లు ఉండమంటే ఉంటూ... పొమ్మంటే పోతూ... ఎన్నెన్నో అద్దింటి చేదు అనుభవాలతో విసుగెత్తి ఉన్నాడు. అందుకే సొంతగూడుకై ఆరాటం ఎక్కువైంది.

వారం తిరక్కుండానే గూడులోకి గృహప్రవేశం చేసేసిన ఆ పక్షి, తాను పెట్టిన గుడ్లను పొదగడంలో బిజీగా ఉంది. కమనీయమైన ఆ దృశ్యం కృష్ణమూర్తికి ఎంతో ఆహ్లాదాన్ని కలిగించింది.

"ఏమండీ! ఈ పేపరు చూడండి! డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ఐదులక్షలేనని ఓ రియలెస్టేట్‌వారు ప్రకటనిచ్చారు. అదీ మూడులక్షలు ముందుకడితే మిగతా మొత్తం వాయిదాల పద్ధతిలో కట్టొచ్చుట!"

ఉత్సాహంగా చెప్పుకొచ్చింది కృష్ణమూర్తి భార్య కల్యాణి.

"కల్యాణీ! ఇంటి ఆలోచన వచ్చిన రోజునుండీ నేను కూడా రోజూ ఇటువంటి యాడ్స్ చూస్తూనే ఉన్నాను. కాకపోతే కొన్ని ఖరీదు ఎక్కువైతే, మరికొన్ని మనకి నచ్చే ఏరియాలో దొరక్కే కదా ఆగింది?" అన్నాడు కృష్ణమూర్తి.

"అది కాదండీ! నేను చెప్పే ఈ అపార్టుమెంటు మనం కోరుకునే ఏరియాలో కదుతున్నారు. రేటూ ఫరవాలేదనిపిస్తోంది" అంటూ పేపరందించింది కల్యాణి.

పేపరందుకుని వివరంగా చదివాడు కృష్ణమూర్తి. పూర్తిగా చదివాక ఆ ప్రకటన అతణ్ణి ఆకర్షించింది.

"నిజమే! ఈ అపార్టుమెంటు మనం అనుకున్న ఏరియాలో, అందుబాటైన బడ్జెట్టులో ఉంది. రేపే వెళ్ళి వాళ్ళను కలుస్తాను!" ఒక నిర్ణయానికొచ్చేసి అన్నాడు కృష్ణమూర్తి.

ఈ మాటలు కల్యాణికి ఆనందం కలిగించాయి.

* * * * *

"ప్లీజ్ బీ సీటెడ్!" చిరునవ్వు చిందిస్తూ అంది అందమైన రిసెప్షనిస్టు.

"థాంక్స్!" అంటూ కూర్చుని ఆ ఆఫీసును దీర్ఘంగా పరిశీలించాడు కృష్ణమూర్తి.

చిన్నదైనా ఇంటీరియర్ డెకరేషన్‌తో చాలా అందంగా, చూడముచ్చటగా ఉందాఆఫీస్. రిసెప్షనిస్టు కూర్చున్న వెనుకగోడకి 'శ్రీ భాగ్యలక్ష్మీ రియల్ ఎస్టేట్స్' అని గోల్డెన్ లెటర్స్‌తో ధనుస్సాకారంలో కంపెనీ పేరు రాసుంది. లేటెస్టు ఫర్నిచరుతో ఆకర్షణీయంగానూ, రిచ్‌గానూ ఉందా ప్రదేశం.

ఇల్లుచూసి, ఇల్లాల్ని చూడమన్నట్టు! ఆ ఆఫీసు తీరును చూసి, కంపెనీ పనితీరును మనసులోనే అంచనా వేసుకున్నాడు కృష్ణమూర్తి. ఎందుకో ఆ వాతావరణం అతడికి కొంత తృప్తినిచ్చింది.

"చెప్పండి సార్? వాట్ కెనై డూ ఫర్ యూ?" మర్యాదగా అడిగిందామె.

"పేపర్లో మీ యాడ్ చూసి వచ్చాను. ఓ డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తీసుకుందామని...!" క్లుప్తంగా చెప్పాడు కృష్ణమూర్తి.

"ఓకే...! మేం ఒకేసారి మూడు సిక్స్‌స్టోరీడ్ అపార్టుమెంట్స్ వెంచర్‌లను ప్రారంభించాం. పని ఫుల్ స్వింగ్‌లో ఉంది. మీరు స్వయంగా చూసుకోవచ్చు. వెంటనే అయితే ఏ ఫ్లోర్‌లో కావాలంటే ఆ ఫ్లోర్‌లో దొరుకుతాయి" అంటూ ఫ్లాట్ల లేఅవుట్ డ్రాయింగ్ చూపించిందామె.

కృష్ణమూర్తి వాటిని నిశితంగా పరిశీలించాడు. ఆ తరువాత ఆమె ఫ్లాట్ కొలతలను, భవననిర్మాణంలో వారు తీసుకునే క్వాలిటీ వివరాలను చక్కగా చెప్పింది. సొమ్ము ఏవిధంగా, ఎప్పుడెప్పుడు ఎంత చొప్పున చెల్లించాలో చెప్పింది.

అన్నీ విన్న కృష్ణమూర్తి చాలా తృప్తి చెందాడు. తన రేంజ్‌లో ఇంతకుమించి మంచి అపార్టుమెంట్స్ దొరకడం కష్టమనుకున్నాడు. ఆమె అందించిన అప్లికేషన్లు తీసుకుని మళ్ళీ కలుస్తానని చెప్పి బయటపడ్డాడు.



ఆ రాత్రి కృష్ణమూర్తి ఇంట్లో ఫ్లాట్ కొనడం గురించిన విషయమే పెద్ద చర్చనీయమైన అంశమైంది. తర్జనభర్జనలు ముగిసినమీదట అతడూ, భార్యాపిల్లలు కలసి ఏకగ్రీవంగా ఆ అపార్టుమెంటులో ఫ్లాట్ కొనాలని తీర్మానించారు. సొంతిల్లు సమకూరుతున్నదనే తలంపుతో ఆ రాత్రి అందరిదీ కలత నిద్రే అయింది.

కృష్ణమూర్తీ, కల్యాణీ ఆ మర్నాడు వీలుచూసుకుని అపార్టుమెంట్స్ కడుతున్న సైటుకు వెళ్ళారు. ప్రారంభదశలో పక్కపక్కనే మూడు అపార్టుమెంట్లున్నాయి. ఆ మొత్తం ప్రదేశం కలియతిరిగాక డబ్బుకట్టేయొచ్చని వారిద్దరూ అభిప్రాయపడ్డారు. తృప్తిగా వెనుదిరిగారు.

ఇటు పి.ఎఫ్ లోన్‌కి అప్లైచేసి, అటు బ్యాంకులో ఉన్న డబ్బు కూడా ఏకంగా డ్రా చేశాడు కృష్ణమూర్తి. అప్లికేషన్‌తోబాటు యాభైవేలు ఫ్లాటుకు అడ్వాన్సు చెల్లించాడు.

కృష్ణమూర్తి ఫ్లాట్‌కోసం డబ్బు కట్టింది మొదలు ప్రతి ఆదివారం సైటుకెళ్ళి పనెంతవరకు వచ్చిందో స్వయంగా చూసిరావడం అలవాటు చేసుకున్నాడు. పి.ఎఫ్.లోను శాంక్షన్ కాగానే మరో రెండులక్షలు కట్టేశాడు.

* * * * *

కొత్తింటికి ఏ పేరు పెడితే బాగుంటుందో చర్చించడంకోసం ఆరోజు కృష్ణమూర్తి, భార్యాపిల్లలు సమావేశమయ్యారు.

"మై నెస్ట్" అన్నాడు కృష్ణమూర్తి.

"ఇదేం పేరు నాన్నా?" అన్నారు పిల్లలు.

"అవున్రా పిల్లలూ, 'మై నెస్ట్'... ఇదే మనింటికి సరైనపేరు. ఎందుకంటారా? ఆ చెట్టు మీదున్న పక్షిగూడును చూసిన తర్వాతే నాకు ఇల్లు కట్టుకోవాలనే స్ఫూర్తి కలిగింది. నేనెప్పుడూ దాన్ని గుర్తుపెట్టుకునేవిధంగా ఈపేరు నిర్ణయించాను" వివరించాడు కృష్ణమూర్తి.

"ఓ.. భలే భలే.." అన్నారు పిల్లలూ, భార్యా సంబరంగా.

* * * * *

రెండ్రోజులనుండి ఎడతెరపిలేని వాన. 'బంగాళా ఖాతంలో అల్పపీడనం! దాని ఎఫెక్ట్ వల్ల నాన్‌స్టాప్ రెయిన్స్!' తనలో తానే విసుగ్గా అనుకున్నాడు కృష్ణమూర్తి.

కృష్ణమూర్తి పక్షిగూడుకేసి చూశాడు. రెండ్రోజులుగా ఆ పక్షి గూడు విడిచి బయటికి రాలేదు. 'పాడువాన!' మనుషులకే ఇంత ఇబ్బందిగా ఉంటే... ఇక పక్షి సంగతి వేరే చెప్పాలా! అనుకున్నాడు. ఆ పక్షిగూడు వానకు బాగా తడిసి ఏ

క్షణంలోనైనా నేలకూలేట్టుగా ఉంది. అతడి మనసు బాధతో మూలిగింది. ఈ వానకు గూడు నిలుస్తుందాని బాధపడి, నిలవాలని కనిపించని భగవంతుడికి ఎన్నో దణ్ణాలు పెట్టుకున్నాడు. ఆ రాత్రి అతడికి పక్షిగూడు గురించిన ఆలోచనలతో సరిగ్గా నిద్రపట్టలేదు.

ఉదయాన్నే లేస్తూ ముందుగా కిటికీగుండా చెట్టుకొమ్మపైనున్న పక్షి గూటికేసి ఆతృతగా చూశాడు కృష్ణమూర్తి. అంతే! అతడి హృదయం బద్దలైంది. పక్షిగూడు లేదు. పైనుండి పక్షి కీచుకీచుమంటూ ఆ చెట్టు చుట్టూ గిరికీలు కొడుతోంది. నేలకేసి చూశాడు కృష్ణమూర్తి. సగం విరిగిన గూడూ... పగిలిన పక్షిగుడ్లూ... నేలపై చిందరవందరగా పడున్నాయి. ఈ దృశ్యం కృష్ణమూర్తి హృదయాన్ని కకావికలం చేసింది.

వానమూలంగా సైటుకెళ్ళలేదు కృష్ణమూర్తి. ఆరోజు వానతగ్గడంతో సైటుకేసి బయలుదేరాడు. దారిపొడుగునా పక్షిగూడే కళ్ళముందు కదలాడింది.

అపార్టుమెంటుకు ఆమడదూరంలో చాలాజనం పోగై ఉండడంతో "ఏమిటా?" అని వారిని సమీపించాడు కృష్ణమూర్తి. వారిని ఛేదించుకుంటూ ముందుకు వెళ్ళిచూశాడు. అంతే! అతడి కాళ్ళ కింద భూమి పగిలి దానిలో కూరుకుపోతున్నట్టుగా ఫీలయ్యాడు. ఎదురుగా అపార్టుమెంట్స్ నేలమట్టమై ఉన్నాయి. కూలిన భవనాలకింద తాను భూస్థాపితం అయినట్టుందతని పరిస్థితి.

జనుల హాహాకారాలు...!!!

"ఇదేం విచిత్రం! రెండ్రోజుల వానలకే పేకమేడల్లా కూలిపోయాయి బిల్డింగులు!"

"వీళ్లువాడింది సిమెంటా? బూడిదా?"

"బిల్డర్ల ధనదాహానికి అంతులేకుండా పోయింది. మధ్యతరగతి జీవితాలతో ఆడుకుంటున్నారు"

ఇలా తలా ఓ మాట విసిరారక్కడి జనం.

కృష్ణమూర్తికి ఈ మాటలేం వినబడటం లేదు. ఉదయం నేలకూలిన పక్షిగూడే పదేపదే గుర్తుకొస్తోంది. ఆ పక్షిదీ... తనదీ... ఒకే పరిస్థితి! ఇక దుఃఖమాగలేదు... రోదించాడు... గుండెబరువు తీరేదాకా...

*



నన్ను మింగేశాననుకుంటోంది... హ్హా హ్హా హ్హా

కల

ఒక స్కూల్లో ముగ్గురు పిల్లలు మాట్లాడుకుంటున్నారు. వారిలో ఒక పిల్లవాడు "రాత్రి నాకో కలొచ్చిందిరా. అందులో నేను భలేగా ఏనుగెక్కి ఊరేగుతున్నానట" అన్నాడు.

రెండోవాడు "అయితే నేను పక్కనే ఉండాలే, నన్ను చూడలేదా నువ్వు" అన్నాడు.

మూడోవాడు "అవును, నేను కూడా చూశా. నేనెళ్ళి మాస్టారును తీసుకొని వచ్చా. ఆయన బెత్తం పట్టుకుని వస్తోంటే నువ్వు ఏనుగు దిగి పారిపోతుండడం... వీడేమో ఏనుగు వెనకాల నక్కడం ఇంకా గమ్మత్తుగా వుంది" అన్నాడు.

-కె.ఆర్,
హైదరాబాద్.



ఓటు పదిలం...

చచ్చినోడి ఓటు పదిలం...
బతుకున్నోడి ఓటు
గల్లంతు...
ఇదేమి రాజ్యం రన్నా...
అవినీతి భోజ్యం మిన్న...
ఓటర్ల లిస్ట్ తయారీలో...
అవకతవకలు...
ఆశ్రిత పక్షపాతాలు...
అవాంఛనీయ పరిణామాలు...
సహజాతిసహజమట...
ఎన్నికల కమీషన్ వారి
సుద్దులు
కంచే చేను మేసే వైనాలు...
ప్రజాస్వామ్యానికి
బట్ట కట్టి బతికించవలసిన....
పెద్దలే....
దాని 'వలువలు' ఊడపీకి...
నడిరోడ్డున నరుకుతున్న
తీరులు

ఎం. స్వామి,
విశాఖ.

పులి పంజా

జోక్స్: ఎం.వి.ఎస్.శర్మ

ఊళ్ల మీదబడి జనాలను చంపుతున్న ఓ పెద్దపులిని తుపాకీ లేకుండానే చంపేసినందుకు సన్యాసిరావును ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. ఈ వార్త పేపర్లో చదివి సన్యాసిరావును అభినందిద్దామని వాళ్లింటికెళ్లాడు సుబ్బయ్య. తీరా ఇంటికెళ్లేసరికి సన్యాసిరావు ప్రభుత్వమిచ్చిన సన్మాన పత్రాన్ని ఎదురుగా పెట్టుకుని దు:ఖిస్తున్నాడు. సుబ్బయ్యను చూడగానే వాటేసుకుని బావురుమన్నాడు. సుబ్బయ్య స్నేహితుని ఊరుకోబెట్టాడు. ఏమైందంటూ వివరాలడిగాడు.

“ఆ రోజు పెద్దపులి నా వెంటపడితే నే పరిగెత్తుకొచ్చి ఇంట్లో దూరా. నా వెనకాలే వచ్చిన పులి వంటింట్లో దూరింది. రొట్టెలు చేస్తున్న నా భార్య వీపు మీద పెద్దపులి పంజా పడేసరికి అది నేననుకుంది మా ఆవిడ. ‘గోర్లు కత్తిరించుకోండని చెప్పి వారంరోజులైంది బుద్ధిలేదూ!’ అంటూ అప్పడాలకర్రతో గట్టిగా ఒక్కటిచ్చుకుంది. దాంతో పెద్దపులి కాస్తా చచ్చూరుకుంది”

“మరైతే ఈ ఏడుపెందుకు?” అనడిగాడు సుబ్బయ్య.

“ఆ అప్పడాల కర్ర విరిగిపోయింది. ఇంకాస్త గట్టిది కొనుక్కొస్తానని బజారు కెళ్లింది” అని తల పట్టుకుని బోరుమన్నాడు సన్యాసిరావు.



అవగాహన

కబుర్లు చెప్పడం తప్ప ఇంకేమీ చేతగాని పున్నారావు తనకేదైనా పనిప్పించాలని ఆర్ట్‌గ్యాలరీ ఓనరు అప్పారావును రోజూ వెంటబడి సతాయిస్తున్నాడు. ఎలాగైనా పున్నారావును వదిలించుకోవాలనుకున్నాడు అప్పారావు. కొన్నేళ్ల క్రితం నుండి తన దగ్గర అమ్మకానికి నోచుకోకుండా మూలపడున్న ఓ చెత్త చిత్రాన్ని పున్నారావు చేతుల్లో పెట్టాడు.

“దీన్నెలాగైనా అమ్మగలిగావంటే నీకు నా దగ్గర ఉద్యోగం ఖాయం” అని పంపేశాడు. సాయంత్రానికే పున్నారావు తిరిగొచ్చి చెత్తచిత్రాన్ని అమ్మేసిన డబ్బును అప్పారావు చేతిలో పెట్టి “నా ఉద్యోగం మాటేమిటి” అన్నాడు.

అమితమైన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన అప్పారావు “నీ ఉద్యోగం ఖాయం. అది సరేగానీ నీ వొంటినిండా ఆ రక్తపుమరకలేమిటి? ఆగాట్లేమిటి? బట్టలలా చీలికలు పేలికలైపోయాయేమిటి” అనడిగాడు.

“అదా! నీ చెత్త చిత్రాన్ని కొనుక్కున్న ఆసామికి చిత్రకళ గురించి ఏమాత్రమూ అవగాహన లేదుగాని అతగాడి కుక్కకు మాత్రం కొంచెమున్నట్లుంది. అందుకే నా వెంటపడి పీకిపీకి వదిలిపెట్టింది” అన్నాడు పున్నారావు.

నేనాయన కొడుకును...

క్రైం రిపోర్టర్ కంగాళీరావు బైక్‌మీద సర్...మని దూసుకుపోతున్నాడు క్రైంవార్తల కోసం. అందరికన్నా ముందు తనే ఉండాలన్నది కంగాళీరావు ఆశయం. అందుకే ఈ స్పీడు. ఈలోపు రానేవచ్చింది క్రైం సీను. నాలుగురోడ్ల జంక్షనులో ఏక్సిడెంట్. లారీ కింద ఎవరో పడినట్టున్నారు. లారీ చుట్టూ జనాలు గుమిగూడి ఉన్నారు. జనాలను తప్పించుకుని మధ్యలోకి జొరబడదామని కంగాళీరావు ఎంత ప్రయత్నించినా ఎవ్వరూ కదలట్లేదు. దీంతో కంగాళీరావు తన సమయస్ఫూర్తిని ఉపయోగించాడు. “అందరూ తప్పకోండి! నేనా చనిపోయిన వ్యక్తి కొడుకుని” అని అరిచాడు. వెంటనే అందరూ కంగాళీరావువైపు అదోలా చూస్తూ దారిచ్చారు. లోపలికి దూసుకెళ్లిన కంగాళీరావుకు కన్పడింది లారీ కిందపడి చచ్చిన ఓ గాడిద!



కౌన్సెలింగ్
సైకాలజిస్ట్,
పర్సనాలిటీ
డెవలప్‌మెంట్
ట్రైనర్,
ఫోన్ :
9849130141
హిప్నో కమలాకర్

నేను ఇంటర్ బైపీసి చదివాను కాని పాస్‌కాలేదు. ఫస్టియర్ బోటనీ సెకండియర్ జువాలజీ, ఫిజిక్స్ ఉండి పోయాయి. నాకు ఫిజిక్స్ అంటే చాలా భయం. పుస్తకం తీయగానే ఏమీ అర్థం కాదు. మనసు ఎటో పోతుంది. ఏ కాస్తో చదివినా మైండ్‌లో ఉండదు. ఈ భయం పోవాలంటే నేనేం చెయ్యాలి?

వరప్రసాద్, మంగళగిరి.

నువ్వు చదువుకునే క్రమంలో ఆ సబ్జెక్ట్ ప్రారంభ దశలో టీచర్లు బోధించే విధానం సరిగా లేకపోవడం మూలంగానో, ఆయా టీచర్లతో, ఆయా సబ్జెక్టులతో నీకు సరయిన అనుసంధానం ఏర్పడక పోవడం మూలంగానో ఈ సమస్య తలెత్తుతుంది. అయితే పరిణామక్రమంలో వాటినన్నిటినీ అధిగమించ గల్గితే ప్రస్తుతం ఆ సబ్జెక్ట్‌లు నీకు ఇంత కష్టంగా ఉండేది కావు. మన శరీరంలో ఎన్నో భాగాలున్నాయి. అయితే ఏ భాగాన్నీ మనం నిర్లక్ష్యం చేయలేం. ఒక క్లాసులో సబ్జెక్టులు కూడా ఇంతే. నువ్వు ఇష్టపడిన వాటినే చదివితే సబ్జెక్టులు ఇలాగే మిగిలిపోతాయి. కాబట్టి ఇష్టమైన సబ్జెక్టులను మాత్రమే చదవడం కాకుండా అవసరమైన సబ్జెక్టులను కూడా ఇష్టపడి చదవాలి. క్రమంగా ఆ సబ్జెక్టుల పట్ల వ్యతిరేకత పోతుంది. మన శరీర భాగాలన్నిటికీ సమాన ప్రాధాన్యత ఇచ్చినట్టే అన్ని సబ్జెక్టులలోనూ ఏకాగ్రత అమరి సమన్వయం ఏర్పడుతుంది.

నావయసు 19 సంవత్సరాలు. నేను డిగ్రీ ఫస్టియర్ చదువుతున్నాను. నేను చాలా పేదవాణ్ణి. ఎవరూలేని నిస్సహాయకుణ్ణి. కష్టపడి చదువుకుంటున్నాను. ఈమధ్య అనుకోకుండా ఒకమ్మాయితో పరిచయం ఏర్పడింది. కానీ ఆ అమ్మాయికి నా మీద ఎలాంటి ఫీలింగ్స్ లేవు. నాకు చదువుమీద శ్రద్ధ కుదరడం లేదు. ఏం చేస్తున్నా ఆ అమ్మాయే గుర్తుకొస్తోంది. నాకు చాలా భయమేస్తోంది. ఈ సమస్యనుండి బయటపడడం ఎలాగో చెప్పండి.

నీలకంఠ, జనగాం, వరంగల్

నీ ఆర్థిక పరిస్థితుల రీత్యా ఇతరులను నుండి సహాయం పొందవలసిన స్థితిలో ఉన్నావు. ఈ నేపథ్యంలో స్నేహ మాధుర్యాలు నీ జీవితాన్ని పరిమళింప చేస్తాయి. నీ భవిష్యత్తుకు బాటలు వేస్తాయి. ఈ నేపథ్యంలో స్నేహానికి ప్రేమ ముసుగు వేసి విఘాతాలు సృష్టించుకోవడం మంచిది కాదు. నీ కుటుంబ పరిస్థితుల రీత్యా ఎవరైనా నీ సమస్యను అర్థం చేసుకుని, ఆత్మీయంగా, అభిమానంగా మాట్లాడుతూ ఉంటే నీవు వారిని ఇష్టపడతావు. ఆ వ్యక్తి మగవాడైతే నీకు ఈ సమస్య రాదు. ఆ వ్యక్తి ఆడపిల్ల కావడం మూలంగా, నువ్వు యుక్త వయసులో అడుగుపెట్టడం మూలంగా నీలో ఏర్పడుతున్న లైంగిక ఆకర్షణకు ప్రేమ ముసుగు వేస్తున్నావు. ఇది నీ కెరీర్‌కి ఏ మాత్రం మంచిది కాదు. నీ పరిస్థితి పట్ల సానుభూతితో కూడా ఆమె నీతో స్నేహం చేస్తూ ఉండవచ్చు. కాబట్టి జాగ్రత్తగా మసులుకో. అయితే తానంతట తానుగా ప్రేమిస్తున్నాను అని చెబితే గో ఎ హెడ్.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్ళకు మానసికమైన సమస్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.

సైకాలజిస్ట్ **శ్రీ హిప్నోకమలాకర్** తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

సెన్సు కామన్ సెన్సు

మొలకలపల్లి కోటేశ్వరరావు

మీరు ఎవరూ?

ఎనిమిదేళ్ల కిందట... ఓ సాహిత్య సదస్సులో కలిశాడు రమేష్. అప్పట్నుంచీ మా ఇద్దరి మధ్య స్నేహం కొనసాగుతోంది. సాహిత్య సమావేశాలకీ, హక్కుల సభలకీ ఇద్దరం కలిసే వెళ్తుంటాం. ఇద్దరం స్నేహంగా ఉన్నా ఒకరి స్వవిషయాలు మరొకరికి తెలియవు. సమాజం గురించీ, సాహిత్యం గురించీ, నానాటికీ పెరిగిపోతున్న హక్కుల ఉల్లంఘన గురించీ తరచుగా మాట్లాడుకునేవాళ్లం.

దళితసాహిత్యం మీద, రైతాంగ సాహిత్యం మీదా మాట్లాడుకునే సమయంలో అతను సంకోచిస్తూ, సంకోచిస్తూ అడిగాడు.

“మీరు... ఎవరూ?”

ఆశ్చర్యపోయాను ఆ ప్రశ్నకి.

“అలా అడిగారేంటి? నేనెవరేంటి? అదేం ప్రశ్న?”

“అదికాదు... అంటే...” అంటూ ఏదో నసిగాడు.

“మీ ఉద్దేశం అర్థమైంది, నా కులమేమిటో తెలుసుకోవాలనుకుంటున్నారు. అంతేగా?”

అతను నసుగుతూ అవునన్నాడు.

“కుల ప్రస్తావనెందుకూ?”

“మీ సాహిత్య నేపథ్యం గురించి తెల్సుకుందామనీ...”

అతను కొంత సంస్కారవంతుడూ, లోకజ్ఞానం కలిగినవాడూ కనుక అంతటితో ఆగాడు.

నెలరోజుల క్రితం దూరప్రయాణంలో బస్సులో ఒకతను నాపక్కసీట్లో కూర్చున్నాడు. కొంతసేపటికి మాటలుకలిపాడు. ఇంకొంతసేపటికి ‘మీరు... ఎవరూ?’ అంటూ ఓ ప్రశ్న సంధించాడు.

అతను చదువుకున్నవాడి మాదిరిగానే ఉన్నాడు. ఖరీదైన బట్టలతో బడాయిగానే ఉన్నాడు. మాకు కనీస పరిచయం కూడా లేదు. అతనికి మా కులం ఏమిటో తెలియాలి! అర్జెంటుగా తెల్సుకోవాలి! ఎంత ఆసక్తి! ఎంత సంస్కారం! ఇదీ మన నాగరికత! ఇదీ మన నాగరీకుల లక్షణం!

పెద్దగా చదువులేని వారయితే అడిగే ప్రశ్న “మీరేమిట్లూ?” తరహాలో వుంటుంది.

మనిషి ముక్కూ, ముఖం తెలియకపోయినా, కనీస పరిచయం లేకపోయినా, పేరుసైతం తెలియకపోయినా ముందుగా కులం తెలుసుకోవాలి ఇదీ కొందరి పని.

ఎప్పుడో అనాదికాలంలో... నాగరికత ఏర్పడని దశలో వృత్తులరీత్యా ఏర్పడ్డాయి కులాలు.

తరువాతికాలంలో శ్రమించని, చుక్క స్వేదం చిందించని కొన్ని వర్గాలకు అండగా మారాయి ఈ కులాలు! అవి కొనసాగిస్తున్న దోపిడికి అనువుగా మారాయి! కొన్ని వర్గాల్ని పరాన్న జీవులుగా చేశాయి ఈ కులాలు!

మానవ సమాజంలో సామాజికంగా కొందర్ని ఉన్నతులుగానూ, మరికొందర్ని అధములుగానూ మార్చాయి కులాలు!

తరతరాలుగా దేశసౌభాగ్యాన్ని, పెంపొందిస్తున్న శ్రామికజనాన్ని అణచివేయడానికి ఉపయోగపడ్డాయి కులాలు.

వృత్తులకోసం ఏర్పడిన ఈ కులాలు మన ప్రవృత్తిలో అంతర్లీనంగా ఎంతో ప్రభావాన్ని చూపెడుతున్నాయి.

మేడిపండు ప్రజాస్వామ్యంలో కులాల నిచ్చెనలెక్కి, కుబేరులైన వాళ్లెంతోమంది కులంరీత్యా పదవులు పొందారు. కుల సంఘాల్ని ఏర్పాటుచేశారు. అమాయక ప్రజల్ని అడ్డుపెట్టుకుని రాజకీయంగా కోట్లు సంపాదించినవాళ్లు చాలామందున్నారు.



సమాజం అభివృద్ధివైపు పయనించేదశలో కుల సంస్కృతి విషపుకోరలు సాచి విజృంభించడం ఆందోళన కలిగించే పరిణామం.

ప్రధానంగా విద్యాలయాల్లో... భావి భారత మేధావులూ, వైద్యులూ, ఇంజనీర్లూ, సాంకేతిక నిపుణులూ విద్యని అభ్యసిస్తున్నచోట... విజ్ఞాన జ్యోతులకాంతులు వెదజల్లాల్సిన పవిత్ర ప్రదేశంలో కూడా కులాలు! కుల ఘర్షణలు! కులపరంగా చీలికలు!

ఏ కులంవాళ్లు ఆ కులం వాళ్లతోనే కలిసిమెలసి ఉండటం. అణగారిన కులాల విద్యార్థుల్ని అవహేళన చేయటం, అవమానించటం, గేలిచేయటం, ఒంటరుల్ని చేయడం, కించపరచడం, కొన్ని సందర్భాల్లో దాడులుచేయడం వంటి పరిణామాలు మనం చాలానే వింటుంటాం. పాలకపక్షాలు ఆశించేది ఈ పరిణామాలనే. ఎవరూ కలసిమెలసి ఉండకూడదు. వాళ్లమధ్య ఐక్యత, సఖ్యత ఉండకూడదు. వాళ్లలో చీలికలు అలాగే కొనసాగాలి.

బడుగు కులాలపేరుతో పదవుల్ని పొందిన నాయకులు నిజానికి ఆ కులాలకి చేసేదేమీ ఉండదు. వాళ్లు సైతం ఏదో రూపంలో అగ్రకులాధిపతులకి ఊడిగం చేయడమే!

ఎవరికైనా కులాభిమానం, కులపిచ్చి ఎక్కితే అది అంత తేలిగ్గా పోదు. ఈ కులాభిమానమే ఎదుటి కులంపై ద్వేషంగా పరిణమించి చివరికి మనుషులమధ్య, మానవ సంబంధాలమధ్య అడ్డుగోడలు నిర్మిస్తాయి.

ఇరుగుపొరుగువాళ్లు ఈ కులాల కారణంగా ఒకరిముఖాలు ఒకరు చూసుకోకుండా ఉంటున్న గ్రామాలు, ప్రజలు లెక్కకు మిక్కుటం.

కులాలమధ్య ఏర్పడిన వైషమ్యాల కారణంగా కత్తులూ, కటార్లూ, గండ్రగొడ్డళ్ళూ పదునుపెట్టి ఒకర్నొకరు విచక్షణారహితంగా, క్రూరాతిక్రూరంగా చంపుకుంటున్న ఘటనలెన్నో!

కులం శరీరానికి అంటిపెట్టుకుని ఉండే పదార్థం కాదు. కులం అనేది కేవలం మనం సృష్టించుకున్న భావమే. మనుషులందరూ ఒకటే!

మనల్నెవరైనా “మీరు ఎవరూ?” అనడిగితే, “నాకు కులం లేదు. అసలు కులాలే లేవు” అని చెప్పగల్గాలి.

కులాలకి వ్యతిరేకంగా పెద్దస్థాయిలో ఉద్యమాలూ, ఆందోళనలూ చేపట్టాలి. మనం కులాల్ని అసహ్యించుకోవాలి. కులసంస్కృతిని రూపుమాపాలి. కులాల అడ్డుగోడల్ని కూలగొట్టాలి. కులాల సంస్కృతిని కూకటివేళ్లతో పెకిలించిపారేయాలి.

కుల్లాల్ని కాదు మనుషుల్ని ప్రేమిద్దాం...!!!

*

కొత్త పుస్తకాలు

నాట్యశాస్త్ర దర్శనం తిక్కన కవిత్వం



మహాభారతాన్ని తెనిగించిన కవులు కవిత్రయం. వారిలో రెండవవాడు తిక్కన. ఆయన రచించిన పర్వాలలో ముఖ్యంగా నాట్యానికి, నాటకానికి అవకాశమున్న పర్వం 'విరాటపర్వం'. ఆ విరాటపర్వాన్ని క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం కలిగితే, తిక్కన రచనకు, భరతముని నాట్యశాస్త్రానికి గల దగ్గరి సంబంధాన్ని వివరించేందుకు నందవరం మృదుల చేసిన ప్రయత్నమే ఈ 'తిక్కన కవిత' నాట్యశాస్త్ర మర్యాదలు. ఈ రచనను మూడు అధ్యాయాలుగా రచయిత్రి విభజించారు. మొదటి అధ్యాయంలో తిక్కన పేర్కొన కవితాలక్షణాలు, వాటిపై విమర్శకుల అభిప్రాయాలు ఎంతో క్షుణ్ణంగా వివరించారు. రెండవ అధ్యాయంలో నాటకీయ రచన తిక్కనతోనే ఆరంభమైందా? ఏ అలంకార శాస్త్రాలు తిక్కనకు సహకరించాయి. అభినవ గుప్తుని ప్రభావం తిక్కనపై ఎంత ఉంది? జాయపసేనాని 'నృత్య రత్నావళి' తిక్కనను ఎలా ప్రభావితం చేసింది? అనే విషయాలు వివరించారు.

మూడవ అధ్యాయంలో అభినయ ప్రాధాన్యం, అది శాస్త్రీయమైనదా, అయితే ఎంత వరకూ శాస్త్రీయం? అనే అంశాలు చర్చించారు. నానా రసాభ్యుదయోల్లాసం, ప్రబంధమండలి స్వభావం, మహా కవిత్వ దీక్షావిధి అనేవి తిక్కన కవితాలక్షణాలు. వాటిపై విమర్శకుల అభిప్రాయాలేమిటో, వాటి మూలాలేమిటో తెలియజెప్పిన రచయిత్రి ప్రయత్నం ప్రశంసనీయం. తిక్కన ఒక కోణం నుంచే అందరికీ పరిచయం. క్షుణ్ణంగా పరిశీలిస్తే తిక్కన రచనలో నాట్యశాస్త్రమొక్కటే దర్శనమిస్తుంది. నాట్యంలో తిక్కనకు గల అవగాహన పాఠకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్త్వికాభినయాల దగ్గరనుంచి నవరసాలు, స్థాయి, సాత్త్విక, సంచారీభావాలు రేఖలు, మార్గ, దేశీ పద్ధతులు, శిరోబేధాలు, దృష్టిబేధాలు ఒకటేమిటి ఎన్నింటినో తన పాత్రల ద్వారా తిక్కన వివరించారు. తిక్కన కేవలం కవిగా మాత్రమే కాదు, ఒక నాట్యశాస్త్రజ్ఞుడిగా దర్శనమిస్తారు. స్థాయీభావాలను పాత్రల ద్వారా పలకరించడానికి, సాత్త్విక భావాలను వాడుకున్న తిక్కన వైనం అమోఘం. భావాలపై పూర్తి అవగాహన, పట్టు ఉన్నప్పుడు మాత్రమే ఇటువంటి ప్రయోగాలెంతో సమర్థవంతంగా ప్రయోగించగలుగుతారు. పైగా రస' శబ్దాలను రసాలకే కాక స్థాయీ భావాలకూ చేర్చి ప్రయోగించిన ఘనత తిక్కనకే దక్కింది. ఉదాహరణకు క్రోధాన్ని కోపరసంగా పేర్కొన్నాడు.

తే॥ అని నిగూఢ భాషణముల నయ్యాజాత
శత్రుడనిలజు "కోపరసంబు"పేర్మి
చేటి చెనయ్యన్నదమ్ముల చేష్టితములు
దెల్లముల నప్ప సూచుచునల్లలేచి
(ఆ2 ప137. పు 46)

అంతేకాక దరహాసరసం విక్రమరసం, సల్లాపరసం మొదలైన ప్రయోగాలు కూడా విశేషమే.

తిక్కనలోని నాట్యకోవిదుణ్ని పాఠకులకు దర్శింపజేసిన రచయిత్రి అభినందనీయురాలు. నాట్యంలో పరిచయం, అనుభవం, ఆసక్తి ఉన్నవారికి ఈ పొత్తము ఎంతో సహాయకారిగా ఉంటుంది. పైగా ఈ పుస్తకం "గృహ గ్రంధాలయం"లో తప్పకుండా ఉండవలసిన పుస్తకం.

- యస్. నాగశిరీష

తిక్కన కవిత నాట్యశాస్త్ర మర్యాదలు
-నందవరం మృదుల
ప్రతులకు
మైత్రి బుక్స్, హైదరాబాదు - 38
ప్రజాశక్తి బుక్‌హౌస్, హైదరాబాద్
నవోదయ బుక్ హౌస్, హైదరాబాద్



దేవవాణీ
సుభాషితాలు
307 సూక్తులు, హితోక్తులు
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
ప్రతిభ పబ్లికేషన్స్
వెల : 10/-, పేజీలు : 66
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ అబిడ్స్, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

నీవూ నీ పరిణామం
బాలల వైజ్ఞానిక గ్రంథం
వి.ఆర్.శాస్త్రి
వెల : 15/-
పేజీలు : 43
ప్రతులకు :
విశాలాంధ్ర బుక్ హౌస్
అబిడ్స్, సుల్తాన్ బజార్,
హైదరాబాద్.



వెజ్‌బోండా

కావాల్సిన పదార్థాలు

శనగపిండి	-	రెండు కప్పులు
బియ్యప్పిండి	-	అరకప్పు
క్యారెట్ ముక్కలు	-	అరకప్పు
బీట్‌రూట్ ముక్కలు	-	అరకప్పు
క్యాబేజీ తరుగు	-	అరకప్పు
బంగాళాదుంప ముక్కలు	-	ఒక కప్పు
కొత్తిమీర తరుగు	-	అరకప్పు
జీలకర్ర	-	ఒక స్పూన్
ఉప్పు	-	తగినంత
పచ్చిమిర్చి తరుగు	-	పావుకప్పు
నూనె	-	తగినంత

తయారు చేసే పద్ధతి

పైన చెప్పిన కూర ముక్కలను కొంచెం నీరు పోసి ప్రెషర్‌ప్యాన్‌లో ఉడికించుకోవాలి. వాటిని తీసి ఓ గిన్నెలో వేసి మెత్తగా చిదుముకొని కొత్తిమీర పచ్చిమిర్చి, ఉప్పు, జీలకర్ర వేసి నిమ్మకాయంత ఉండలు చేసి పెట్టుకోవాలి. మరో గిన్నెలో శనగ పిండి, బియ్యప్పిండి ఉప్పు వేసి నీళ్ళు పోసి బజ్జీల పిండిలా కలుపుకోవాలి. బాణలిలో నూనె పోసి బాగా కాగనిచ్చి ఇందాకటి ఉండలను పిండిలో ముంచి వేసి ఎర్రగా వేయించి తీయాలి.

రుచి

వెలగపండ్లతో జామ్

కావాల్సిన పదార్థాలు

వెలగపండ్ల గుజ్జు	-	రెండు కప్పులు
పంచదార	-	రెండు కప్పులు
కలర్	-	ఒక స్పూన్
సిట్రిక్ యాసిడ్	-	ఒక స్పూన్
ఎసెన్స్	-	ఒక స్పూన్



తయారు చేసే పద్ధతి

మొదట వెలగపండ్లను పగులగొట్టి లోపలి గుజ్జును ఒక గిన్నెలోకి తీసుకోవాలి. దీనిలో పంచదార వేసి స్టౌ మీద పెట్టుకోవాలి. సన్నటి సెగపై కలియబెడుతూ ఉడికించాలి. పంచదార కరిగి పాకంలా ఏర్పడుతుంది. కాస్త దగ్గరగా అయ్యేవరకు ఉంచి, దించేముందు సిట్రిక్ యాసిడ్ కలపాలి. చల్లారుతుండగా కలర్ ఎసెన్స్ వేసి బాగా చల్లారనిచ్చి ఏదైనా సీసాలో వేసి నిలవ చేసుకోవాలి. ఇది చపాతీల్లో తినడానికి బావుంటుంది.

- జ్యోతి, ఖమ్మం

కలంస్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ కలర్‌ఫొటోను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్: **కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.**

పేరు : ఎం.సత్యారామ్
వయసు : 6 సం॥
చదువు : 1వ తరగతి
స్కూలు: సెయింట్ జోసఫ్ పబ్లిక్ స్కూల్
హాబీలు: ఆటలు ఆడడం, టీవీ చూడడం.
చిరునామా : ఎం.సత్యారామ్, సన్నాఫ్ కోటేశ్వరరావు, 201, సాయి రెసిడెన్సీ, 12-117, గణేష్‌నగర్, రామాంతపూర్, హైదరాబాద్.

పేరు : ఎం.డి.ఇంతియాజ్
వయసు : 10 సం॥
చదువు : 5వ తరగతి
స్కూలు: ఆదర్శ విద్యాలయం
లక్ష్యం: హోటల్ నడపడం
హాబీలు: క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం.
చిరునామా : ఎం.డి.ఇంతియాజ్, సన్నాఫ్ సిరాజ్, నంగునూర్ (పోస్ట్ & మం), మెదక్ జిల్లా. 502 280.

పేరు : తిప్పవరం స్పందన
వయసు : 10 సం॥
చదువు : 6వ తరగతి
స్కూలు: జడ్.పి.హెచ్ స్కూల్
లక్ష్యం: డాక్టర్ అవడం
హాబీలు: చెస్ ఆడడం, దేశభక్తిని ప్రబోధించే పుస్తకాలు, ప్రజాశక్తి చదవడం, చిత్రలేఖనం, టీవీ చూడడం.
చిరునామా : టి.స్పందన, డాటరాఫ్ రాజేశం, పెద్దూర్, సిరిసిల్ల (మం), కరీంనగర్ జిల్లా. 505 301.

పేరు : జి.పూజిత్ కుమార్
చదువు : 4వ తరగతి
స్కూలు: నలంద స్కూల్
హాబీలు: క్రికెట్ ఆడడం, టీవీలో 'జెటెక్స్' చూడడం.
చిరునామా : జి.పూజిత్ కుమార్, 4వ తరగతి, నలంద స్కూల్, కొవ్వూరు, నెల్లూరు జిల్లా.

పేరు : జొన్నలగడ్డ సాయి మనోహర్
వయసు : 13 సం॥
చదువు : 8వ తరగతి
లక్ష్యం: డాక్టర్ అవడం
హాబీలు: క్రికెట్ ఆడడం, ప్రజాశక్తి చదవడం, క్విజ్‌లో పాల్గొనడం.
చిరునామా: జె.సాయిమనోహర్, సన్నాఫ్ శేషగిరి రావు, నిర్మల హైస్కూల్, పాండురంగాపురం, బల్లేపల్లి (అర్బన్), ఖమ్మం జిల్లా. 507 002.

పేరు : వి.భానుప్రకాష్
వయసు : 12 సం॥
చదువు : 6వ తరగతి
స్కూలు: వాగ్దేవి విద్యాలయం
హాబీలు: చదువుకోవడం, టీవీ చూడడం, బొమ్మలు వేయడం.
చిరునామా : వి.భానుప్రకాష్, వాగ్దేవి విద్యాలయం, మాసానిపల్లి (గ్రా), నాగిరెడ్డిపేట్ (మం), నిజామాబాద్ జిల్లా.

పేరు : పలాసి నాగేశ్వరరావు
వయసు : 14 సం॥
చదువు : 10వ తరగతి
స్కూలు: ఎ.పి.ఆర్ స్కూల్
లక్ష్యం: ఇంజనీర్ అవడం
హాబీలు: పేపర్ చదవడం, రాయడం, క్రికెట్, చదరంగం ఆడడం, సరదాగా గడపడం.
చిరునామా : పి.నాగేశ్వరరావు, సన్నాఫ్ చిట్టిబాబు, ఇంటి నెం: 3-136, వై.సోలములు (గ్రా), పాడేరు (మం), విశాఖపట్నం. 531 024.